తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
23-09-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 225
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



# విద్యుత్ ఉద్యోగుల
# కోటి ఆశలు..!

- నేడు ఉద్యోగ సంఘాలతో యాజమాన్యం కీలక భేటీ
- సమస్యల పరిష్కారం సాఫీగా సాగేనా?
- నాలుగు నెలల క్రితం ఇచ్చిన హామీ
- ఆర్టీసియన్ల గ్రేడ్ కన్వర్షన్, గ్రాట్యుటీ, సెలవుల సమస్యలపై సానుకూల నిర్ణయం వస్తుందన్న ధీమా
- రెగ్యులర్ ఉద్యోగులకు పే రివిజన్ ఫిట్మెంట్, జీపీఎఫ్ అమలుపై సర్వత్రా ఉత్కంఠ
- ప్రభుత్వ నిర్ణయం విద్యుత్ ఉద్యోగులకు సానుకూలమేనా?

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

తెలంగాణలోని విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరుకు నేటి చర్చలతోనైనా సర్కారు ముగింపు పలికేనా? అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాట నెరవేర్చలేక చర్చలను వాయిదా వేస్తున్న ప్రభుత్వం.. విద్యుత్ శాఖ విషయంలోనూ అదే బాట పడుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదివరకు సమ్మెను విరమింపజేసే సమయంలో విద్యుత్ ఆర్టీసియన్లకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? లేదా కేవలం మాటలతో సరిపెట్టి కాలయాపన చేస్తుందా? అనే ప్రశ్నలకు నేడు విద్యుత్ సౌధ వేదికగా విద్యుత్ ఉద్యోగ సంఘాలతో యాజమాన్యం జరపనున్న చర్చల్లో స్పష్టత రానుంది. ఈ సమావేశంలోనైనా రెగ్యులర్ ఉద్యోగుల పే రివిజన్‌తో పాటు, 19 వేల మంది ఆర్టీసియన్ల ప్రధాన డిమాండ్లు పరిష్కారమవుతాయన్న ధీమా ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# జాతీయ వేదికపై
## తెలుగు సినిమా జయకేతనం



- తెలుగు చిత్రాలకు తొమ్మిది పురస్కారాలు
- 'కల్కి 2898 ఏడీ', 'పుష్ప-2', '35' చిత్రాలకు రెండేసి
- ఉత్తమ తెలుగు చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'
- మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్‌కు ఉత్తమ నటుల పురస్కారం
- యామీ గౌతమ్‌కు ఉత్తమ నటి.. అనంత్ నాగ్‌కు ఫాల్కే పురస్కారం

# ఎర్రవల్లి సర్వేలో ట్విస్ట్!

- సర్వే నంబర్ 325లో మా భూములు కలిపేశారు
- శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన
- అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం!
- న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి

3



## ఓయో గదిలో విశాఖ
# యువతి దుర్మరణం!



5



## ఆదాయానికి మించిన
# ఆస్తుల కేసు

- నిమ్స్ అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ అరెస్ట్
- ఇల్లు, ఇతర ప్రాంతాల్లో సుదీర్ఘంగా ఏసీబీ సోదాలు..
- రూ. 80 కోట్లకు పైగా అక్రమాస్తుల గుర్తింపు

3

# భావిభారతానికి
## బాటలు వేసేది గురువులే!

- 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే జీఎంఆర్

4






## మావోయిస్టుల
# డంప్ లభ్యం

ఛత్తీస్‌గఢ్‌లో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

2

## జూరాల వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
# అడ్డగింత

- జడ్చర్ల వద్ద పోలీసుల అదుపులోకి..
- ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజం

జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీరు అందక ఆందోళన బాట పట్టిన రైతులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.

ఠ3





## ఆదిలాబాద్ రిమ్స్‌లో
# అగ్నిప్రమాదం
## ముగ్గురు నవజాత శిశువుల మృతి

- ఎస్ఎన్ సీయూ వార్డులో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- ఘటనపై విచారణకు ఆదేశించిన సీఎం .. బాధితులకు పరామర్శ
- హెలికాప్టర్‌లో రిమ్స్‌ను సందర్శించి భద్రతా ఆడిట్‌కు ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ

వివరాలు 2వ పేజీలో



2

# రిమ్స్ ఘటనపై సమగ్ర విచారణ

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర
- విద్యుత్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ విభాగాల్లో సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలని హెచ్చరిక
- రిమ్స్‌ను 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి



# మావోయిస్టుల డంప్ లభ్యం

**ఛత్తీస్‌గఢ్‌లో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం**

**భద్రాచలం, సెప్టెంబర్ 22 :** తెలంగాణకు సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెద్రే ప్రాంతంలోని లంకా పహాడి గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంప్ బయటపడింది. భద్రతా బలగాలు మంగళవారం తమ గాలింపు చర్యలలో మావోయిస్టులు భారీగా దాచిపెట్టిన ఆయుధాలను గుర్తించాయి. స్వాధీనం చేసుకున్న సామగ్రిలో 01 ఎస్ఎల్ఆర్/ఎల్ఎంజి రైఫిల్, 01 ఇన్సాస్ రైఫిల్, 01.315 బోర్ గన్, 02 బీజీఎల్ లాంచర్లు, 17 బీజీఎల్ సెల్స్, 1 చైనా హ్యాండ్ గ్రెనేడ్, 49 ఎస్ఎల్ఆర్ రౌండ్లు, 15 .315 బోర్ రౌండ్లు, 15 బీజీఎల్ కాట్రిడ్జ్‌లు, 4 ఎస్ఎల్ఆర్ మ్యాగజైన్లు, 01 .315 బోర్ మ్యాగజైన్‌తోపాటు ఇతర సామగి ఉన్నాయి. అలాగే భైరామ్‌గఢ్ ప్రాంతంలోని అద్వాడ అటవీ ప్రాంతం నుండి ఏకే-47, .315 బోర్ ఆయుధం, సింగిల్-షాట్ గన్, పిస్టల్‌తో పాటు సజీవ తూటాలు, మ్యాగజైన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఫర్సేగఢ్ ప్రాంతంలోని బదేల్‌వాడ అటవీ ప్రాంతం నుండి .315 బోర్ రైఫిల్, 49 సజీవ తూటాలు, 25 సజీవ .303 తూటాలు, 49 సజీవ 12 బోర్ తూటాలు, 8 కేజీల జిలాటిన్, వాకీ-టాకీ, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌డీవోపీ సిద్ధార్థ్ సింగ్ తెలిపారు. మిర్తూర్ ప్రాంతంలోని ఇంద్రిపాల్ అటవీ ప్రాంతం నుండి ఏడు కట్టల విద్యుత్ రహిత తీగలు, డిటోనేటర్లు, గ్రెనేడ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, భోపాల్‌పట్నం ప్రాంతంలోని నీలమ్‌డగు అటవీ ప్రాంతం నుండి 12 బోర్ నాటు తుపాకీ, బీజీఎల్ లాంఛర్, 8 బీజీఎల్ సెల్స్, 10 సజీవ 12 బోర్ తూటాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# విమానాశ్రయాల్లో తెలంగాణ ముద్ర

**ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టుల్లో సంస్కృతి ప్రతిబింబించాలి**

**ఢిల్లీ తెలంగాణ భవన్‌కూ ప్రత్యేక శిల్ప, వాస్తు కళ**

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక**

**నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించనున్న నూతన తెలంగాణ భవన్ భవనాలు రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, కళా వైభవానికి ప్రతిరూపాలుగా భాసించే కాకతీయ కళాతోరణం, రామప్ప దేవాలయం, పిల్లలమర్రి ప్రాచీన ఆలయాల శిల్ప, వాస్తు కళలను అధ్యయనం చేసి, ఆ దివ్య కళాకృతులు ప్రతిబింబించేలా ఈ కీలక నిర్మాణాల డిజైన్లను రూపొందించాలని స్పష్టం చేశారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాల పనులు మరియు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా నిర్మాణ ప్రాంతాలలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విమానాశ్రయాల నిర్మాణ స్థలాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పిడి, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల పునర్నిర్మాణం, బీఎస్ఎన్ఎల్ లైన్లు మరియు తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పుల గురించి సీఎంకు వివరంగా అందించారు. ఈ అంశాలపై స్పందించిన ముఖ్యమంత్రి, ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే కాలయాపనతో పాటు అనేక రకాల సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. అందుకే రోడ్లు భవనాలు, విద్యుత్, నీటిపారుదల, తాగునీటి సరఫరా శాఖల అధికారులు బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులతో కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకుని, ఏకకాలంలో పనులు పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేయాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. విమానాశ్రయ ప్రాంగణాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులను నిర్మించి, వాటిని సమీపంలోని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులతో సులభంగా అనుసంధానించాలని పేర్కొన్నారు. విమానాశ్రయాల వైపు వచ్చే, వెళ్లే రహదారులు చాలా విశాలంగా ఉండాలన్నారు. అలాగే స్థానికంగా వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, ఎయిర్‌పోర్ట్ ప్రాంగణం లేదా సమీప ప్రాంతాల్లో కృత్రిమ చెరువులను నిర్మించి, అక్కడ నీటిని నిల్వ చేస్తూ ప్రవాహాల దిశను మార్చాలని ప్రజా ఉపయోగకరమైన సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించి సిద్ధం చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ ఆకృతులలో తెలంగాణ శిల్ప, వాస్తు కళకు పెద్దపీట వేయాలని స్పష్టం చేస్తూ, డిజైన్లలో పలు కీలక మార్పులను అధికారులకు సూచించారు. నిర్దేశిత సమయపరిమితిలోనే పనులన్నీ పూర్తికావాలని ఆదేశించారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం

**రాష్ట్రంలో రెండు రోజులు భారీ వర్షాలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** బంగాళాఖాతంలో ఏ ర్పడిన వాయు గుండం ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైద రాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బు ధ, గురువారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తా రంగా కురుస్తాయని పేర్కొన్న ది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. రా ష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, భూపాల పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. ప్ర స్తుతం బంగా ళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధి కారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాం తాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు.

# విద్యుత్ ఉద్యోగుల కోటి ఆశలు..!

**మాటిచ్చి నాలుగు నెలలైనా నెరవేరని వైనం..**

విద్యుత్ శాఖలో రెండవ శ్రేణి ఉద్యోగులుగా కొనసాగుతున్న ఆర్టీసియన్ల సమస్యలపై యాజమాన్యాల తీరుకు నిరసనగా నాలుగు నెలల క్రితం ఉద్యోగులు, ఆర్టీసియన్ జేఏసీలు ఉమ్మడిగా సమ్మెకు దిగాయి. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సదుపాయాలు కల్పించాలని, ఏపీఎస్ఈబీ నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో సమ్మె తీవ్రతను గమనించిన ప్రభుత్వం.. అన్ని హామీలను నెరవేరుస్తామని తెలపడంతో అర్ధాంతరంగా సమ్మె విరమింపజేశారు. ఆనాడు ఆర్థిక భారం లేని సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించినప్పటికీ, నేటికీ ఆచరణలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదు. హక్కుగా రావాల్సిన సెలవుల నుంచి గ్రాట్యుటీ వరకు అన్నింటా అన్యాయం జరిగిందని ఆర్టీసియన్లు గొంతెత్తారు. అప్పట్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సుముఖంగా లేకపోయినప్పటికీ, ప్రస్తుత చర్చల్లో మాత్రం ప్రధానంగా ఆర్టీసియన్ల సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధానంగా గ్రేడ్ కన్వర్షన్ విషయంలో సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ హామీ మేరకు ఆర్టీసియన్లకు సంబంధించిన సాధ్యమైన అంశాలను నెరవేర్చే దిశగా యాజమాన్యాలు నేటి చర్చల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**పే రివిజన్ విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో?**

ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కాముల పరిధిలో పనిచేస్తున్న 50 వేలకు పైగా రెగ్యులర్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి నాలుగేళ్లకోసారి ఇచ్చే పే రివిజన్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వ పే స్కేల్ కంటే విద్యుత్ శాఖ ఉద్యోగుల జీతభత్యాలు ఎక్కువగా ఉంటాయన్న ప్రచారంతో.. పే రివిజన్ విషయంలో నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వాలకు పెద్ద పరీక్షగా మారుతోంది. వాస్తవానికి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విద్యుత్ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే విద్యుత్ శాఖ ఉద్యోగుల జీతాల్లో వ్యత్యాసం ఉండటంతో, ఈసారి ఇచ్చే ఫిట్మెంట్ ఎంత ఉంటుందన్న దానిపై ఉద్యోగుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. వీటితో పాటు 2005 నిబంధనలకు సంబంధించి జీపీఎఫ్ అమలు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు. మరోవైపు జెన్కోలో టెండర్ల నిర్వహణ వద్దని ఉద్యోగ సంఘాలు పట్టుబట్టినప్పటికీ, యాజమాన్యం నిర్ణయం తీసుకోవడంపై ఉద్యోగులు గుర్రుగా ఉన్నారు. దీనిపై చర్చల సందర్భంలో యాజమాన్యాలు ప్రభుత్వ విధానాన్ని ఎలా వివరిస్తాయనేది వేచి చూడాలి. ఏది ఏమైనా, నేటి చర్చల్లో ఆర్టీసియన్లతో పాటు రెగ్యులర్ ఉద్యోగులకు తీపి కబురు అందుతుందని అందరూ ఆశిస్తున్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

- ముగ్గురు నవజాత శిశువుల మృతి
- ఎస్ఎన్ సీయూ వార్డులో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- ఘటనపై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.. బాధితులకు పరామర్శ
- హెలికాప్టర్‌లో రిమ్స్‌ను సందర్శించి భద్రతా ఆడిట్‌కు ఆదేశించిన మంత్రి దామోదర



**ఆదిలాబాద్, సెప్టెంబరు 22 :** ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ప్రభుత్వ బోధనాసుపత్రిలో సోమవారం అర్ధరాత్రి ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నవజాత శిశు తీవ్ర సంరక్షణ విభాగం (ఎస్ఎన్ సీయూ) వార్డులో రాత్రి 11:40 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి, ఏసీ యూనిట్‌కు మంటలు అంటుకుని పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వార్డు అంతటా దట్టమైన పొగ కమ్మేయడంతో లోపల ఉన్న 27 మంది పసికందుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది, బాధితుల బంధువులు అద్దాలు పగలగొట్టి పసికందులను బయటకు తీసుకువచ్చారు. అయితే, దట్టమైన పొగకు తాళలేక ఇచ్చోడ మండలానికి చెందిన సలీం ఖాన్ ఐదు రోజుల ఆడశిశువు రాత్రికే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన చిన్నారులను వెంటనే ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్‌లలోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించగా, మంగళవారం ఉదయం ఉట్నూర్‌కు చెందిన సమ్రిన్ కుమార్తె, ఇంద్రవెల్లికి చెందిన కుమ్ర దినేష్ 15 రోజుల కుమార్తె చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. ప్రస్తుతం చికిత్స పొందుతున్న 24 మంది శిశువులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రిమ్స్ ప్రమాద ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేస్తూ, బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, అగ్నిప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ అర్ధరాత్రే ఆసుపత్రికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘటనపై విచారణ వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు తమ పార్టీ తరఫున తక్షణ సాయంగా రూ. 50 వేలు అందిస్తామని ప్రకటించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగురామన్న బాధితులను పరామర్శించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆదిలాబాద్ చేరుకుని ప్రమాదం జరిగిన ఎస్ఎన్ సీయూ వార్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చాంగ్తూ, డీఎంఈ వాణి, రిమ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఏసీలోని ప్లాస్టిక్ భాగాలు కాలడం వల్లనే ప్రమాద తీవ్రత పెరిగిందని తెలిపారు. ఘటనపై నిపుణుల కమిటీ చేత సమగ్ర విచారణ జరిపిస్తామని, నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాకుండా రిమ్స్‌లో ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ విభాగాలలో త్రివిధ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేసేందుకు రిమ్స్ ప్రాంగణంలో త్వరలోనే 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (వీజఎ) భవనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనివల్ల రిమ్స్ మొత్తం సామర్థ్యం 950 పడకలకు పెరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా థలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం హెమటాలజీ విభాగం, అత్యవసర వైద్య విభాగాన్ని అందుబాటులోకి తెస్తామని, పీడియాట్రిక్స్, గైనకాలజీ విభాగాల్లో పీజీ సీట్లను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారి అనూష, ఐటీడీఏ పీవో మంద మకరంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఘటనపై సమగ్ర విచారణ

**వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**ఆదిలాబాద్, సెప్టెంబరు 22 ):** ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో (ఎస్ఎన్ సీయూ) సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాద ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఆయన, ప్రమాదం జరిగిన నవజాత శిశు వార్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, వైద్యులతో అత్యున్నత సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రమాద సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, శిశువుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి మరియు వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీక్షానంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, సోమవారం రాత్రి సుమారు 11:40 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించి ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రి సిబ్బంది, జిల్లా యంత్రాంగం, పోలీసు మరియు అగ్నిమాపక శాఖలు సమన్వయంతో స్పందించి పసికందులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ, మిగిలిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, అవసరమైన చోట ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఆస్పత్రి నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశంపై పూర్తిస్థాయి నిపుణుల కమిటీ చేత సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి ప్రకటించారు. అలాగే రిమ్స్‌లో ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ విభాగాలలో త్రీ-వే సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆడిట్ నివేదికల ఆధారంగా



అవసరమైన మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులు, అదనపు సిబ్బంది నియామకంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. విచారణలో అధికారుల లేదా సిబ్బంది నిర్లక్ష్యం తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రిమ్స్‌లో 150 పడకలతో కూడిన మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 800 పడకలకు ఇది తోడైతే, రిమ్స్ మొత్తం 950 పడకల సామ-ర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా రూపాంతరం చెందుతుందన్నారు. అంతేకాకుండా థలసేమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా బాధితుల కోసం హెమటాలజీ విభాగం, అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పీడియాట్రిక్స్, గైనకాలజీ, రేడియాలజీ విభాగాల్లో పీజీ సీట్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చాంగ్తూ, డీఎంఏ వాణి, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మంద మకరంద్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి సర్వేలో ట్విస్ట్!

**సర్వే నం.325లో మా భూములు కలిపేశారు'**

**శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన**

**అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం!**

**న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి**

**మర్కుక్, సెప్టెంబర్ 22 :** మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో గల 388 ఎకరాల భూమిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ పరిధిలో రెవెన్యూ అధికారులు ఐదవ రోజు సర్వేను ముమ్మరం చేశారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సేవ్య నాయక్ సమక్షంలో, మర్కుక్ ఎమ్మార్వో సరిత పర్యవేక్షణలో సర్వేయర్లు నాలుగు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ఈ సర్వేలో సంచలన విషయం బయటపడింది. ఫీల్డ్‌లో సర్వే జరుగుతుండగానే శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకుని తమ ఆవేదనను అధికారుల ముందు వెళ్లబోసుకున్నారు. అప్పట్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో విలీనం చేశారు.. దీంతో తమ గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాత నక్షా ప్రకారం తమ భూమి సర్వే నంబర్లు 38,41,47,48,85,86,88,89, 100,101,162 గా ఉండేవని, ఈ సర్వే నంబర్ల భూమిని ఎర్రవల్లి 325లో కలపడం వల్లే 388 ఎకరాలు అయిందని, నిజానికి ఎర్రవల్లికి ఉండాల్సింది 250 ఎకరాలు మాత్రమేనని రైతులు స్పష్టం చేశారు. అంతకు ముందున్న తమ గ్రామ సర్వే నంబర్లు కూడా ఇప్పుడు రికార్డుల్లో లేవని, పాత నక్షాలు, రికార్డులను మార్చి తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తమ వద్ద ఉన్న పాత రికార్డులను, పాత నక్షాను మీడియా ముందు ఆధారాలుగా చూపారు. తాజాగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో తాము కోల్పోయిన సర్వే నంబర్లను తిరిగి తమ గ్రామమైన శివారు వెంకటాపూర్ లో విలీనం చేయాలని, తమకు న్యాయం చేయాలని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.

# లాభాల శిఖరానికి ఏపీహెచ్ఎంఈఎల్

- మూడేళ్లలో రూ.34.20 కోట్ల నికర లాభం
- 2025-26లోనే రికార్డుస్థాయిలో రూ.23.33 కోట్ల లాభాలు
- మూసివేత అంచుల నుంచి జాతీయస్థాయి సంస్థ దిశగా..
- సింగరేణి నిర్వహణ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కొత్త ఉత్సాహం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** దాదాపు మూడు దశాబ్దాల క్రితం రూ. 21 కోట్లకు పైగా నష్టాలతో మూతపడే స్థితికి చేరిన ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఏపీహెచ్ఎంఈఎల్ – అప్మెల్) సంస్థ, ఇప్పుడు సింగరేణి యాజమాన్య నిర్వహణలో రికార్డు స్థాయి లాభాలతో దూసుకుపోతోంది. సింగరేణి అధీనంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రూ. 60.85 కోట్ల సంచిత లాభాలను ఆర్జించగా, కేవలం గత మూడేళ్ల వ్యవధిలోనే రూ. 34.20 కోట్ల నికర లాభాలను సొంతం చేసుకుంది. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి విస్తరణతోపాటు అప్మెల్‌ను జాతీయ స్థాయి ఇంజినీరింగ్ దిగ్గజంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సంస్థకు నూతన జవసత్వాలను అందించాయి. దీనికి ఫలితంగా 50 ఏళ్ల కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 23.33 కోట్ల రికార్డు నికర లాభాన్ని సొంతం చేసుకుంది. తీవ్ర నష్టాల కారణంగా 2002లో బీఐఎఫ్ఆర్ మూసివేత ఉత్తర్వుల వరకు వెళ్లిన అప్మెల్, సింగరేణి చొరవతో క్రమంగా కోలుకుంది. 2023–24లో రూ. 1.05 కోట్లు, 2024–25లో రూ. 9.87 కోట్లు, అలాగే 2025–26లో రూ. 23.33 కోట్ల నికర లాభాలను సాధించి వరుసగా మూడేళ్లుగా లాభాల బాటలో పయనిస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో ప్లాంట్ పనితీరు మెరుగుపడింది. గత ఏడాది ప్లాంట్‌ను స్వయంగా సందర్శించిన ఉప ముఖ్యమంత్రి, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త యంత్రాల తయారీ, కొత్త మార్కెట్ల అన్వేషణ మరియు వ్యయ నియంత్రణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. 1976లో విజయవాడ సమీపంలోని కొండపల్లి వద్ద 209 ఎకరాల్లో ఏర్పాటైన అప్మెల్‌లో సింగరేణి క్రమంగా రూ. 14.08 కోట్ల పెట్టుబడులు పెట్టి 81.54 శాతం వాటాతో ప్రధాన భాగస్వామిగా మారింది. గతంలో కేవలం సింగరేణి అవసరాలకు మాత్రమే యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేసిన అప్మెల్, ప్రస్తుతం తన సరఫరాలను దేశవ్యాప్తంగా విస్తరించింది. ప్రస్తుతం బీహెచ్ఈఎల్, జెన్‌కో, ఎన్ఎండిసి, ఆర్ఐఎన్ఎల్ వంటి జాతీయ స్థాయి దిగ్గజ సంస్థల నుంచి ఆర్డర్లు సాధిస్తూ వ్యాపారాన్ని విస్తరిస్తోంది. సంస్థలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా కొండపల్లి ప్లాంట్ ప్రాంగణంలో రూ. 1.24 కోట్ల అంచనా వ్యయంతో 300 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా రోజుకు 1,200 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుండగా, నెలకు రూ. 2 లక్షల చొప్పున ఏటా సుమారు రూ. 24 లక్షల వరకు విద్యుత్ బిల్లుల ఖర్చు ఆదా కానుంది. విద్యుత్ ఆదాతో పాటు హరిత ఇంధన వినియోగం దిశగా వేసిన ఈ అడుగు తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జూరాల వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అడ్డగింత

## జడ్చర్ల వద్ద పోలీసుల అదుపులోకి.. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజం

**జడ్చర్ల/మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 :** జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీరు అందక ఆందోళన బాట పట్టిన రైతులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావును, ఆయన బృందాన్ని జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న తమ పార్టీ అధినేతను, నేతలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని బీజేపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. సమస్యలను పరిష్కరించడం మాని, ప్రతిపక్షాల అరెస్టులు మరియు నిర్బంధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనలను అణచివేయాలని చూస్తోందని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పోరాటమైనా, రైతు సమస్యలైనా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తే అరెస్టులే సమాధానంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, జూరాల పరిధిలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు అవగాహన కల్పించకుండా విత్తనాలు వేసి పంటలు పెరిగిన తర్వాత సాగునీరు ఇవ్వబోమని చెప్పడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పొరుగున ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నప్పటికీ, నీటి విడుదలలో ప్రభుత్వం రాజకీయం చేస్తోందని ఆరోపించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన 'ఫసల్ బీమా' కంటే మెరుగైన పథకం తెస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, వెయ్యి రోజులు దాటినా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. తక్షణమే ప్రధాని ఫసల్ బీమా యోజన లేదా రాష్ట్రస్థాయి కొత్త బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు కింద రూ. 15,000 ఎంతమందికి ఇచ్చారో, రూ. 500 బోనస్ ఎంతమందికి అందిందో ప్రభుత్వం లెక్కలు చెప్పాలని రామచందర్‌రావు నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై 80 శాతం సబ్సిడీ ఇస్తుంటే, పంపిణీ విఫలమై సరిగ్గా పనిచేయని యాప్‌లను సాకుగా చూపుతూ నిందలను కేంద్రంపై నెట్టేందుకు చూస్తున్నారని తప్పుబట్టారు. మరోకవైపు పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి ప్రాజెక్టుల భూనిర్వాసితులకు ఇప్పటివరకు సరైన పరిహారం ఇవ్వలేదని, కొడంగల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ భూసేకరణకు ఏ ప్రాతిపదికన పరిహారం చెల్లించారో.. ఇక్కడి భూ నిర్వాసిత రైతులకు కూడా అదే స్థాయిలో పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు, భూనిర్వాసితుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఎంజీఎంలో మళ్లీ పెచ్చుల కలకలం

- ఆర్ఐసీయూ, ఫిజియోథెరపీ విభాగాల్లో ఊడిపడిన పైకప్పు
- ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం
- ఆస్పత్రి వద్ద భారీగా పోలీసుల మోహరింపు.. మీడియాకు ఆంక్షలు
- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్‌ను అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- పోలీసులు తనపై దాడి చేశారంటూ వినయభాస్కర్ ఆరోపణ



**వరంగల్, సెప్టెంబర్ 22 :** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మరోసారి పైకప్పు పెచ్చులు ఊడిపడటం కలకలం రేపింది. ఆదివారం ఆరోగ్యశ్రీ వార్డులో పైకప్పు భాగాలు ఊడిపడి పలువురు గాయపడిన ఘటన మరువకముందే మంగళవారం ఆర్ఐసీయూ, ఫిజియోథెరపీ విభాగాల్లో మరోసారి పెచ్చులు కూలిపోయాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వరుస ఘటనలతో ఆస్పత్రి పాత భవనాల భద్రతపై రోగులు, వారి బంధువుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదివారం జరిగిన ఘటన అనంతరం వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఆస్పత్రిని పరిశీలించారు. పాత భవనాల్లోని కొన్ని విభాగాల పరిస్థితిని ఇంజినీరింగ్ అధికారులతో అంచనా వేయిస్తున్నట్లు వైద్య విద్య సంచాలకురాలు వాణి తెలిపారు. అవసరమైతే పాత భవనాల్లో కొనసాగుతున్న విభాగాలను తరలించే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన జరిగిన మరుసటి రోజే మరోసారి పైకప్పు పెచ్చులు ఊడిపడటం ఆందోళనకు కారణమైంది.

## ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత

వరుస ఘటనల నేపథ్యంలో ఎంజీఎం ఆస్పత్రి వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆస్పత్రిలో పరిస్థితులను పరిశీలించేందుకు, బాధితులను పరామర్శించేందుకు వచ్చిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్‌ను పోలీసులు గేటు వద్ద అడ్డుకున్నారు. ఆయనతోపాటు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, పార్టీ శ్రేణులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆస్పత్రి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మీడియా ప్రతినిధులను కూడా ఆస్పత్రి లోపలికి అనుమతించలేదని వార్తా కథనాలు పేర్కొన్నాయి.

## 'నాపై దాడి చేశారు'

తోపులాటలో తన కాలు, చేతికి గాయాలయ్యాయని వినయభాస్కర్ ఆరోపించారు. పోలీసులు తనను కడుపులో తన్నారని కూడా ఆయన ఆరోపించారు. అనంతరం ఆయనను నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తనను ఎంజీఎంలోనే చికిత్స చేయాలని కోరినప్పటికీ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులపై వినయభాస్కర్ చేసిన దాడి ఆరోపణలు ఆయన వాదనగా వార్తా కథనాల్లో నమోదయ్యాయి.

## 'పేదలకు వైద్యం కరవు'

ఎంజీఎంలో పేదలకు కనీస వైద్య సదుపాయాలు సరిగా అందడం లేదని వినయభాస్కర్ విమర్శించారు. ఆస్పత్రిలో సరిపడా పడకలు లేకపోవడం, పాత భవనాల పైకప్పుల నుంచి పెచ్చులు ఊడిపడటం, ఇతర మౌలిక వసతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే పోలీసులతో అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఎంజీఎం పాత భవనాల్లో కొన్ని శిథిలావస్థకు చేరినట్లు అధికారులు సైతం గుర్తించారు. ఆస్పత్రి 1960వ దశకంలో నిర్మించిన పాత భవనాల్లో కొనసాగుతుండగా, వాటి పరిస్థితిపై సివిల్, ఇంజినీరింగ్ విభాగాలు అంచనా వేస్తున్నట్లు వైద్య విద్య సంచాలకురాలు వాణి తెలిపారు. కొత్త వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనంలోకి ఎంజీఎంను తరలించే ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

## నిమ్స్ అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ అరెస్ట్

## ఇల్లు, ఇతర ప్రాంతాల్లో సుదీర్ఘంగా ఏసీబీ సోదాలు..

## రూ. 80 కోట్లకు పైగా అక్రమాస్తుల గుర్తింపు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన వ్యవహారంలో నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ ఎర్రగడ్డలోని ఆయన నివాసంతో పాటు తెలంగాణ, ఏపీల్లోని మొత్తం 13 చోట్ల ఏసీబీ బృందాలు మంగళవారం ఉదయం నుంచి సుదీర్ఘంగా నిర్వహించిన సోదాల అనంతరం ఈ చర్య తీసుకున్నారు. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఆయన ఆర్జించిన అక్రమాస్తుల విలువ సుమారు రూ. 80 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సోదాల అనంతరం డాక్టర్ లక్ష్మీభాస్కర్‌కు చెందిన రూ. 6.13 కోట్ల ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ కలిగిన భారీ ఆస్తుల పత్రాలను ఏసీబీ స్వాధీనం చేసుకుంది. వీటిలో కూకట్‌పల్లి నుంచి విశాఖపట్నం వరకు వివిధ నగరాల్లో ఉన్న 10 విలాసవంతమైన ఫ్లాట్లు, శామీర్‌పేట్, యాదాద్రి, నందిగామ ప్రాంతాల్లో 800 చదరపు గజాల ప్లాట్‌తో పాటు మరో నాలుగు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు వివిధ బ్యాంకుల్లో రూ. 1.41 కోట్ల డిపాజిట్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల్లో రూ. 35 లక్షల పెట్టుబడులు, రూ. 29.55 లక్షల విలువైన మ్యూచువల్ ఫండ్స్‌ను కనుగొన్నారు. ఒక వివాదాస్పద ఫ్లాట్‌లో రూ. 1.30 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు, ఇతరులకు రూ. 1.33 కోట్లు హ్యాండ్ లోన్‌గా ఇచ్చినట్లు ఆధారాలు లభించాయి. అలాగే 517.8 గ్రాముల బంగారం, నాలుగు లగ్జరీ కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను సోదాల్లో జప్తు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల సేకరణతో పాటు నిమ్స్ ఆస్పత్రిలో దాదాపు 90 మంది స్కిల్డ్, అన్‌స్కిల్డ్ సిబ్బంది నియామకాల ప్రక్రియలో డాక్టర్ లక్ష్మీభాస్కర్ అక్రమాలకు పాల్పడి, అభ్యర్థుల నుంచి భారీగా వసూలు చేసినట్లు తీవ్ర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఏసీబీ ఈ కోణంలో కూడా విచారణ జరుపుతోంది. అరెస్టు చేసిన లక్ష్మీభాస్కర్‌కు ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

# ప్రజా సమస్యలపై 'సిటిజన్స్ వాచ్'

- తెలంగాణ సిటిజన్స్ వాచ్ ఆవిర్భావం
- పౌరసమస్యలు వెలుగులోకి తెచ్చేందుకు స్వతంత్ర పౌర వేదిక
- ప్రజల నుంచి ఫొటోలు, వీడియోలు, పత్రాలు, ఆధారాల స్వీకరణ
- పరిశీలన అనంతరం అధికారుల దృష్టికి సమస్యలు
- ప్రజా జవాబుదారీతనం, బాధ్యతాయుత పౌర రిపోర్టింగే లక్ష్యం: ఇప్ప పృథ్వి




**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పౌర, సామాజిక సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా 'తెలంగాణ సిటిజన్స్ వాచ్' పేరుతో స్వతంత్ర పౌర వేదికను ప్రారంభించినట్లు సంస్థకు నేతృత్వం వహిస్తున్న ఇప్ప పృథ్వి తెలిపారు. ప్రస్తుతం చిన్న బృందంతో ప్రారంభమైన ఈ వేదికను భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన సమాచారం, ఫొటోలు, వీడియోలు, పత్రాలు, ఇతర ఆధారాలను స్వీకరించి సాధ్యమైనంత వరకు వాటిని పరిశీలిస్తామని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులు, సంస్థలు, ప్రజాప్రతినిధుల దృష్టికి చట్టబద్ధమైన మార్గాల్లో సమస్యలను తీసుకెళ్లడం వేదిక ప్రధాన లక్ష్యమని వివరించారు.

## ఆధారాల పరిశీలన తర్వాతే..

అందిన సమాచారాన్ని సాధ్యమైన మేరకు పరిశీలించడం, ఇతర ఆధారాలతో సరిచూసుకోవడం, అవసరమైన సందర్భాల్లో సంబంధిత వ్యక్తులు లేదా సంస్థల వివరణ కోరడం వంటి విధానాలను అనుసరిస్తామని పృథ్వి తెలిపారు. కొత్తగా విశ్వసనీయ సమాచారం అందితే గత సమాచారాన్ని సరిచేయడం లేదా నవీకరించడం జరుగుతుందన్నారు. వేదికలో ఏదైనా అంశాన్ని ప్రచురించినంత మాత్రాన సంబంధిత వ్యక్తి లేదా సంస్థ దోషిగా తేలినట్లు భావించరాదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే సమాచారం విషయంలో బాధ్యతాయుత విధానాన్ని అనుసరిస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పౌర నెట్‌వర్క్

భవిష్యత్తులో గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, నగరాల్లో పౌరులు, కార్యకర్తలు, స్వచ్ఛంద కార్యకర్తలతో కూడిన నెట్‌వర్క్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పౌరులు, కార్యకర్తలు, వలంటీర్లు, జర్నలిస్టులు, పరిశోధకులతోపాటు సాంకేతిక, న్యాయ రంగాల నిపుణులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. తెలంగాణ సిటిజన్స్ వాచ్ ప్రభుత్వ సంస్థ, పోలీసు శాఖ, న్యాయస్థానం లేదా చట్టబద్ధమైన అధికార సంస్థ కాదని పృథ్వి స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా నమోదు చేసి అవసరమైనప్పుడు వాటిని సరైన అధికారిక మార్గాలకు చేరవేసేందుకు పనిచేసే స్వతంత్ర పౌర వేదిక మాత్రమేనని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, తీవ్రమైన నేరాలు లేదా తక్షణ ప్రమాదం ఉన్న సందర్భాల్లో ప్రజలు నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారిక చర్యలకు తెలంగాణ సిటిజన్స్ వాచ్ ప్రత్యామ్నాయం కాదని, ప్రజా అవగాహన, బాధ్యతాయుత పౌర రిపోర్టింగ్, ప్రజా జవాబుదారీతనం కోసం అదనపు వేదికగా పనిచేస్తుందని ఇప్ప పృథ్వి పేర్కొన్నారు.

## లోపలి కోట హనుమాన్ మందిరంలో అన్న ప్రసాద వితరణ.



ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్.

సదాశివపేట. సెప్టెంబర్ 22. (సిరిన్యూస్) మంగళవారం నాడు వినాయక నవరాత్రుల సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.
మందిరంలోని వినాయకునికి రావులపల్లి సంగమణి మల్లికార్జున్ గుప్తా దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
భజన భక్తబృందం చే భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ వినాయకునికి అంగరంగ వైభవంగా భక్తి పాటలతో కొలిచారు. అన్నప్రసాద వితరణలో భక్తులు అధికంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లూరి రోజా నాగరాజు గౌడ్, బిట్ల నికిత ప్రేమ్ కుమార్, ఆలయ పూజారి చంద్రశేఖర్ స్వామి, సింధోల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భజన భక్తబృందం గాజుల అశోక్, పోల మనోహర్, శ్రీరామ్ శ్రీనివాస్, నాగారం పెంటయ్య, మునిపల్లి మనోహర్, పద్మ గణేష్, గున్నాల శివ,కోట రాజేష్, చందు, జైరామ్ మనోహర్, బాలరాజ్, పోల సతీష్ కుమార్, సోలాపూర్ నవీన్ కుమార్, సోలాపురం విష్ణు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ లబ్ధిదారుల ఎంపిక



**హవేలీ ఘనపూర్ సెప్టెంబర్ 22 (సిరి న్యూస్)**

పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకున్న బోడ భూపతిపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం ఎంపీడీవో ఆనంద్ ఇంటి వద్దకే వెళ్లి వెరిఫికేషన్ చేశారు ఎంపీడీవో మాట్లాడుతూ హవేలీ ఘనపూర్ మండలంలో మొత్తం 640 పింఛన్ అప్లికేషన్స్ రావడంతో దాదాపుగా 400 వరకు వెరిఫికేషన్ పూర్తి చేసిన వాటిని ఆన్లైన్ చేశామని అన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్ ఎంఈఓ ఏపీఓ గ్రామ సర్పంచ్ పోశెట్టి పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు




## వివేకానంద పార్క్‌ను సందర్శించిన సింధు ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మంగళవారం ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని వివేకానంద పార్క్‌ను యూబీడీ మేనేజర్ సతీష్‌తో కలిసి సందర్శించారు. తాను కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు ప్రతిపాదించిన ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, బహుళ ప్రయోజనాల క్రీడా మైదానం తదితర పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి చిన్నారులు, యువతతో పాటు స్థానికులకు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూబీడీ సూపర్‌వైజర్ రాములు, సొసైటీ అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ నాగమణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, చిన్నా, శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, లక్ష్మి, స్వర్ణలత, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం అమలుకు సిద్ధం.!

- **సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.**
- **395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వరం.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్ సెప్టెంబర్,22 (సిరి న్యూస్)**

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రాలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు.
మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం ,హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ ను పరిశీలించారు. కిచేన్ యంత్రాల సామాగ్రి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. త్వరలో గౌరవ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని,దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికమైన అల్పాహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని, త ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాజు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి , హెచ్ కె ఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర ,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

# మద్యానికి మంత్రి ఉన్నారు..విద్యకు ఎందుకు లేరు





- **1000 రోజుల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలేది?**
- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.**
- **మెదక్ కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.**
- **పాలిటెక్నిక్‌ల విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.**
- **విద్యారంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు.**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి.**

**మెదక్ సెప్టెంబర్,22(సిరి న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వంలో మద్యానికి మంత్రి ఉన్నారు కానీ విద్యకు ఎందుకు లేరని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి విమర్శించారు.1000 రోజుల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు ఏమయ్యాయని ఆరోపించారు.విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు మంగళవారం మెదక్ పట్టణంలోని టిఎన్జిఓ భవన్ లో ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా 20వ మహా సభలు ఘనంగా జరిగాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు ముఖ్యఅతిధిగా మణికంఠ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉన్నత విద్య, పాలిటెక్నిక్ విద్య, మెదక్‌లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుల ఏర్పాటుపై సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం 2026లో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ముందస్తుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రకటించిందని అధికారికంగా తెలిపింది. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులను పెంచుతూ 15 శాతం వరకు తీసుకెళ్లే లక్ష్యం ఉందని సీఎం పేర్కొన్నారని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మణికంఠరెడ్డి ఆరోపించారు.మెదక్‌కు ప్రభుత్వ యూనివర్సిటీ కావాలి ఉమ్మడి మెదక్ జిల్లాకు స్థానికంగా ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడంతో ఉన్నత విద్య కోసం విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని మణికంఠరెడ్డి పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్జి ల్లా నిర్మాణ బాధ్యులు ఖలీక్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్,రాష్ట్ర గర్ల్స్ వింగ్ కోకన్వీనర్ కండె విజేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్ పాపయ్య, జిల్లా నాయకులు తేజ, శివ, సంజన, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం.. సమగ్ర అభివృద్ధే ధ్యేయం

- **ఈదులనాగులపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం**
- **- కొల్లూరు–ఉస్మాన్‌నగర్ రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన**



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ ప్రారంభం: తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. హాల్ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలు అందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన: కొల్లూరు 2బీహెచ్‌కే ఫేజ్ 1 నుంచి ఉస్మాన్‌నగర్ వరకు ప్రధాన రహదారి మధ్యలో రూ.1.93 కోట్లతో ఏర్పాటు చేయనున్న
సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రహదారి మరింత సురక్షితంగా మారుతుందని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నర్సింలు, బాబ్జి, యువ నాయకుడు సాయిచరణ్ గౌడ్, శ్రీశైలం, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భావిభారతానికి బాటలు వేసేది గురువులే!







- **100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**
- **విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని, భావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో వారిది కీలక పాత్ర అని జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. పటాన్‌చెరు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో
మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పాండుతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐదు మండలాలకు చెందిన 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. గత 25 ఏళ్లుగా గురుపూజోత్సవాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేను పాండు, రోహిణి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని రోహిణి తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని, విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల 'గురువులకు పాదాభివందనం' కార్యక్రమానికి రూ.26 వేల నగదు బహుమతి అందించారు.

# “విదేశీ ఉన్నత విద్యపై అవగాహన సదస్సు





- బి వి ఆర్ ఐ టి లో పాస్‌పోర్ట్ మేళా
- విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో విద్యార్థుల ముఖాముఖి
- పాస్‌పోర్ట్ మేళాకు విశేష స్పందన

**నర్సాపూర్, సెప్టెంబరు 22 (సిరి న్యూస్)**

విదేశాల్లో ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BVRIT)లో గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫౌండేషన్ (GECF) సమన్వయంతో ‘విదేశీ ఉన్నత విద్యా సదస్సు-పాస్‌పోర్ట్ మేళా’ నిర్వహించారు. జర్మనీ, ఫ్రాన్స్, కెనడా, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, స్వీడన్ దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి వివిధ కోర్సులు, ప్రవేశ అవకాశాలు, విదేశీ విద్యా విధానాలు, ఉన్నత విద్యకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పి.ఎఫ్.హెచ్. యూనివర్సిటీ, నియోమా బిజినెస్ స్కూల్, షులిచ్ స్కూల్ ఆఫ్ బిజినెస్, యూనివర్సిటీ ఆఫ్ యూటా-సాల్ట్ లేక్ సిటీ, కెక్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్, లండన్ సౌత్ బ్యాంక్

యూనివర్సిటీ, ఎమ్లియోన్ బిజినెస్ స్కూల్, క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, ఎడిత్ కోవన్ యూనివర్సిటీ, నార్త్ఈస్టర్న్ యూనివర్సిటీ, యోంకోపింగ్ యూనివర్సిటీ, క్లార్క్‌సన్ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. కె.వి. విష్ణు రాజు ఫలితంగానే ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారని బీవీఆర్ఐటీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే తెలిపారు పాస్‌పోర్ట్ మేళాలో పాస్‌పోర్ట్ ప్రాధాన్యం,దరఖాస్తు ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో BVRIT డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, విభాగాధిపతులు, డీన్లు, CDC డీన్ డా. జె. బంగారాజు, BVRIT GSAC కోఆర్డినేటర్ కె. ప్రణిత విద్యార్థులు పాల్గొన్నారు

# అన్న సంతర్పణ కార్యక్రమం



**హవేలీ ఘనపూర్ సెప్టెంబర్ 22 ( సిరి న్యూస్ )**

తొగిట గ్రామంలో నేడు పంచముఖి గణేష్ మండలి ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పంచముఖి గణేష్ మండలి సభ్యులు శశికాంత్ రాము శివ ఏసు కుమార్ జీవన్ సిద్దు ఆధ్వర్యంలో నిర్వహించారు



# పెండింగ్ కేసులను సకాలంలో పూర్తి చేయాలి

- హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.

**మెదక్ సెప్టెంబర్,22(సిరి న్యూస్)**



కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అప్లికేషన్లలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి,కృష్ణ మూర్తి, ఎస్సై సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

# ఈసీఈలో కల్లకుంట సునీలకు పీహెచ్.డీ.

- వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్కులపై పరిశోధన

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**



గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థిని కల్లకుంట సునీల పీహెచ్.డీ.కి అర్హత సాధించారు. వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్కుల్లో కీలక నోడ్‌ల గుర్తింపు, పనితీరు మెరుగుదలపై గ్రాఫ్ థియరీ పద్ధతులతో ఆమె పరిశోధన చేశారు. ఈ పరిశోధన పర్యావరణ పర్యవేక్షణ, వ్యవసాయం, పారిశ్రామిక ఆటోమేషన్, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ తదితర రంగాల్లో ఉపయోగపడే అవకాశముందని తెలిపారు. డాక్టరేట్ ప్రస్థానంలో సునీల పది పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు అంతర్జాతీయ సదస్సుల్లో తన పరిశోధనను సమర్పించారు.

# ఓయో గదిలో విశాఖ యువతి దుర్మరణం!

- పరారీలో ప్రియుడు పోలీసుల గాలింపు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22(సిరి న్యూస్):**

మాదాపూర్ సిద్ధిఖీనగర్‌లోని ఓయో హోటల్‌లో విశాఖపట్నం యువతి అనుమానాస్పదంగా మృతి చెందడంతో నగరంలో కలకలం నెలకొంది. మృతురాలిని షారోన్ నిఖిత టోప్నోగా మాదాపూర్ పోలీసులు గుర్తించారు. ఆమెతో కలిసి గది తీసుకున్న ప్రియుడు శ్రీనివాస రవి తేజ ఆసుపత్రి నుంచి తప్పించుకుపోయాడు.ప్రాథమిక విచారణలో తెలిసిందేమిటంటే.. సోమవారం మధ్యాహ్నం ఇద్దరూ హైదరాబాద్ చేరుకుని, సిద్ధిఖీనగర్ రోడ్ నం.5లోని హోటల్ ఓఎస్ఎల్ఎన్ టెర్మినస్‌లో 303వ గదిని ఓయో యాప్ ద్వారా బుక్ చేసుకున్నారు. తెల్లవారుజామున సుమారు ఒంటిగంటకు కొండాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి నుంచి మహిళ మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. యువతిని ప్రియుడు, హోటల్ సిబ్బందితో కలిసి అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లినా, చేరేలోపే ప్రాణాలు పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ముఖం, తలపై తీవ్ర గాయాలు, వాపులు కనిపించడంతో హత్య అనుమానం బలపడింది. ఆసుపత్రికి వచ్చిన రవి తేజ సిబ్బంది కంటపడకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.ఘటనా స్థలమైన 303వ గదిని పరిశీలించిన పోలీసులకు గోడలపై, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు కనిపించాయి. వెంటనే క్లూస్ టీమ్‌ను రప్పించి కీలక ఆధారాలు సేకరించారు. ప్రాథమికంగా రవి తేజే దాడి చేసి హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నివేదిక వస్తేనే మరణానికి అసలు కారణం స్పష్టమవుతుందని అధికారులు చెబుతున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. హోటల్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగుతోంది.



# శక్తి వద్దు..పాలిటెక్నిక్ ముద్దు








- జీవో నంబర్ 97ను రద్దు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన.

**మెదక్ సెప్టెంబర్,22(సిరి న్యూస్)**

పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగించేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పాలిటెక్నిక్ విద్యార్థినులు రాందాస్ చౌరస్తా వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, నాయిని ప్రసాద్,సతీష్ మాట్లాడుతూ, జీవో నంబర్ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. “శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు” అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు మెదక్ బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బొల్లారం సాయి పాలిటెక్నిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద దినోత్సవం.. ఆరోగ్యంపై అవగాహన




**రామచంద్రాపురం, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్):**

ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం పరిధిలో పలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 21 నుంచి జెడ్పీహెచ్ఎస్ రామచంద్రాపురంలో ఆయుర్వేద ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రఘునాథపాలెం బస్తీ దవాఖానలో యోగా ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ యోగా వాకథాన్ నిర్వహించారు. బుధవారం రామచంద్రాపురంలో ప్రభుత్వ ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ కె. రామదూత సూచించారు. కార్యక్రమాల్లో వైద్యులు రజియా, కల్పన, శ్రావంతి, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాథోడ్‌తో పాటు ఫార్మసిస్ట్ హరిత, విశ్రాంత ఫార్మసిస్ట్ పి. హరి, నర్సింగ్, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగాలి..సీపీ డా.ఎం.రమేశ్

- స్టేషన్ల వారీగా సమీక్ష.. బందోబస్తుకు 465 మంది అదనపు పోలీసులు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22(సిరి న్యూస్):**

సైబరాబాద్ పరిధిలో గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఆదేశించారు. కమిషనరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన సమీక్షలో స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితి, భద్రత, ట్రాఫిక్‌ను పరిశీలించి, రద్దీ నియంత్రణకు ముందస్తు చర్యలు,మహిళలు,చిన్నారులు,వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.బందోబస్తుకు ఇతర జిల్లాలు, యూనిట్ల నుంచి రెండు దశల్లో 465 మంది అదనపు పోలీసు సిబ్బందిని రప్పించి నిమజ్జన మార్గాలు, కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద మోహరించారు. భక్తులు పోలీసు సూచనలు, ట్రాఫిక్ మార్గదర్శకాలు పాటించాలని, వాహనాలను నిర్ణీత పార్కింగ్‌లోనే ఉంచాలని సీపీ కోరారు.సమీక్షలో సీఎంసీ కమిషనర్ సృజన, జాయింట్ సీపీ సన్ప్రీత్ సింగ్, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాసరావు,కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ,మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాపూర్ లో ఘనంగా గణేష్ నవరాత్రులు



**పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 22, (సిరి న్యూస్):**

పెద్ద శంకరం పేట పట్టణం తిర్మలాపురం కాలనీ లో గత 9 రోజులు గా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.. మహిళా మణుల మంగళ హారతి పాటలు శ్రవణా నందకరంగా ఉండి, భక్తులు అలౌకిక ఆనందం లో మునిగి తేలుతున్నారు. గణేశుడికి గరిక పూజ, శాకాంబరీ అలంకారం, కుంకుమార్చన, అనేక రకాల తీపి పదార్థాలు నైవేద్యం గా సమర్పించడం అన్నదానం, కోలాటాలు, భజనలు, తో కాలని మొత్తం భక్తి పారవశ్యం తో తన్మయత్వం చెందుతున్నారు. రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ వైదిక నిర్వహణ ఆహుతులను ఆకట్టుకుంది.

# హుండీ లెక్కింపు



**పాపన్నపేట్ సెప్టెంబర్ 22 సిరీ న్యూస్ :**

శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానం నందు ఆలయ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం, హుండీ పర్యవేక్షకులు విజయలక్ష్మి, మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 80 రోజులకు గాను హుండీ ఆదాయం 49 లక్షల 26 వేల 228 రూపాయలు వచ్చెను. మిశ్రమ బంగారం 000.080.000 గ్రాముల మరియు మిశ్రమ వెండి 000.768.000 గ్రాములు వచ్చును. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ సిబ్బంది మరియు పాపన్నపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మియాపూర్ హుడా కాలనీలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన



- **ప్రతిపాదిత కాంప్లెక్స్‌కు అనువైన స్థలం గుర్తింపు..**
**అధికారులు క్షేత్రస్థాయి తనిఖీ**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

క్యూర్ ఏరియాలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌కు సరైన స్థలం ఎంపిక చేసేందుకు అధికారులు మంగళవారం హుడా కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. మియాపూర్ సర్కిల్ 48 పరిధిలోని ఈ స్థలం విద్యార్థులకు అనుకూలంగా ఉందా, మౌలిక వసతులు సరిపోతాయా అనే అంశాలపై వివరంగా పరిశీలించారు.రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, ఉప కమిషనర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ విభాగాల అధికారులు స్థలాన్ని తనిఖీ చేశారు. స్థల విస్తీర్ణం, పరిసర పరిస్థితులు, రవాణా సౌకర్యం, భవిష్యత్తులో విస్తరణకు అవకాశం ఉందా అనే అంశాలపై చర్చించారు. రికార్డులు, భౌగోళిక పరిస్థితులు కూడా సమీక్షించారు.ఈ పరిశీలనలో శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుష్మా యాదవ్‌తో పాటు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. అనువైన స్థలం ఖరారు అయిన తర్వాత నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియ ముందుకు తీసుకెళ్తామని అధికారులు తెలిపారు.క్యూర్ ఏరియాలో నాణ్యమైన ప్రభుత్వ విద్యా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ స్కూల్ కాంప్లెక్స్ ప్రతిపాదన వచ్చింది.స్థల ఎంపిక పూర్తయితే నిర్మాణ ప్రక్రియకు మార్గం సుగమమవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ కు శ్రీకారం

**శేరిలింగంపల్లి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం విలేజ్ మల్కం చెరువు వెనుక, 2.85 ఎకరాలలో (11,551.24 చ.మీ.) నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కొరకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో హౌసింగ్, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బోగారపు దయానంద్ గుప్తా , పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ , యాదవ కో ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పీడీ నాయక్, ఆర్డిఓ శ్రీధర్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్ , జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు ,ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లుపాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట







- **విద్యార్థులకు 8 రకాల కిట్ల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 22,(సిరి న్యూస్):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు 8 రకాల కిట్లను గ్రామ సర్పంచ్ దండెం అదర్శ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ మాధురి, లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుభాష్, సీసీ లు సుల్తాన, విజయలక్ష్మి, సుహాషిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఒక జత యూనిఫామ్, ఐడి కార్డు, స్కూల్ బ్యాగ్, వైట్, బ్లాక్ షూస్, వైట్, బ్లాక్ సాక్స్, బెల్ట్, తదితర పాఠశాల అవసరాలకు సంబంధించిన సామగ్రిని స్థానిక గ్రామ సర్పంచ్ దండం ఆదర్శ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాధురి అందజేశారు. మొత్తం 8 రకాల కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. విద్యార్థులు పాఠశాలకు క్రమశిక్షణతో, సౌకర్యవంతంగా హాజరై విద్యను అభ్యసించేందుకు ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఈరోజు ఇచ్చినటువంటి వస్తువులను ధరించి పాఠశాలకు రావాల

ని సర్పంచ్ దండెం ఆదర్శ్, అమ్మ ఆదర్శ పా 1శాల కమిటీ చైర్మన్ మాధురి, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, ఖదీర్ పాషా, విజయ్ మోహన్ రాజ్, అమూల్య, శైలజ, అర్చన,రాము, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్య నిర్దేశం

- **భవిష్యత్తు విజయానికి పునాది..**
- **వ్యక్తిత్వ వికాస నిపుణులు కొంక రాజేశ్వర్**

**సదాశివపేట, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**





ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించినప్పుడు తాను అనుకున్న శిఖరాన్ని అధిరోహించగలడని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది కంది ప్రధాన ఉపాధ్యాయుడు బి. వినయ్ కుమార్ అన్నారు. నంది కంది పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రోల్ మోడల్ ఎక్స్పర్ట్ టాక్ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కొంక రాజేశ్వర్ విద్యార్థులకు ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించుకోవడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి నప్పుడు తాను అనుకున్న శిఖరాన్ని చేరగలుగుతాడని, అలాగే ప్రతి విద్యార్థి మానసికంగా ఎమోషనల్ ఇంటెలిజెన్స్ తెలుసుకొని ప్రతి చిన్న విషయాన్ని నెగిటివ్ మైండ్ సెట్ తో కాకుండా పాజిటివ్ వ్యక్తిత్వంతో ఆలోచించి ముందడుగు వేయాలని తెలిపినారు. అలాగే టైమ్ మేనేజ్‌మెంట్, గోల్ సెట్టింగ్, సెల్ఫ్ ఇమేజ్, స్టేజ్ ఫియర్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్టడీ స్కిల్స్, భావోద్వేగ శ్రేయస్సు, మెమరీ టెక్నిక్స్ తదితర అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలు, సమాధానాల ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి-పాఠశాల-కుటుంబం మధ్య సమన్వయం ఎంతో అవసరమని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తేనే విద్యార్థుల్లో మంచి విలువలు, నైపుణ్యాలు పెంపొందించి సమాజానికి ఉత్తమ తరాన్ని అందించగలమని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు బి. వినయ్ కుమార్ ఉపాధ్యాయులు కాన్వోపాత్ర, శైలారాణి, స్వప్న, సునీత, కాంతయ్య,నిర్మల, శశికళ, వినోద తో బాటు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్ సాన్ పల్లి లో ఇరుముడి సినిమా సందడి...

- **బిఆర్ఎస్ యువ నాయకుడు ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో సినిమా ప్రదర్శన...**
- **గ్రామంలోనే ఇరుముడి సినిమా విక్షించే అవకాశం కల్పించడంపై గ్రామస్తుల కృతజ్ఞతలు**

**జోగిపేట, సెప్టెంబర్ 22, (సిరి న్యూస్):**

అందోల్ మండలంలోని కన్ సాన్ పల్లి గ్రామంలో ఇరుముడి సినిమా సందడి నెలకొంది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి బిఆర్ఎస్ యువ నాయకుడు నోమన్నగారి ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ కమిటీ సహకారంతో 'ఇరుముడి' మూవీని ప్రదర్శించారు. దుర్గా భవాని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మూవీ ప్రదర్శన చేశారు. గ్రామానికి చెందిన యువకులు, మహిళలు,పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై చిత్రాన్ని వీక్షించారు. భక్తి భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు ధీరజ్ రెడ్డి తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మికత, సామాజిక సందేశంతో కూడిన చిత్రాలను వీక్షించడం ద్వారా యువతలో భక్తిభావాన్ని, సన్మార్గాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సినిమా ప్రదర్శనతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. సినిమాలోని తండ్రీ కూతుళ్ల మధ్య అనుబంధం, అయ్యప్ప స్వామి దీక్ష చుట్టూ తిరిగే భక్తిరస అంశాలు కుటుంబ



ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. గ్రామంలోనే వెండితెరపై సినిమాను ప్రదర్శించడం ఇక్కడ విశేషంగా మారింది. థియేటర్లకు వెళ్ల లేకపోయిన ప్రేక్షకులు ఇలా తమ గ్రామాల్లోనే తమ ఊరి ప్రజలతో కలిసి సినిమా చూసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ ధీరజ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రథమ పూజ్య వినాయకునికి పిఎంఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

- **ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం.**

**సదాశివపేట. సెప్టెంబర్ 22. (సిరిన్యూస్)**

సదాశివపేట పట్టణంలోని పాతకేరి ప్రాంతంలో ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు వైద్యం గోపి, ప్రియాంక పవన్, శజ్జీ భాయ్, లక్ష్మిప్రియ భరత్ తదితరులు హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అతిథులను 12వ



వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం రోజున ఉదయం 11 గంటలలోపు వినాయక విగ్రహాలను గాంధీచౌక్ వరకు తరలించాలని సూచించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో సదాశివపేటకు వచ్చి వినాయక విగ్రహాలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తారని తెలిపారు. మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు సంప్రదాయ ఆటపాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత నేతృత్వంలో మహిళలు మండపం వద్ద కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ సభ్యులు, భక్తులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్యంలో విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర

- **శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి:**

బాల్యంలో విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్వంత డబ్బులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 105 అంగన్వాడీ కేంద్రాలకు ప్రెషర్ కుకర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో అంగన్వాడీ నిర్వాహకులకు చేయుతనివ్వలనే ఉద్దేశ్యంతో స్వంత డబ్బులతో 105 అంగన్వాడీ కేంద్రాలకు ప్రెషర్ కుక్కర్ల ను పంపిణీ చేయడం జరిగినది అని, ఎంతో ఉపయోగకరమైనవి అని, సమయం ఆదా అవునని, శ్రమ తగ్గునని, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతాయి అని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు, గర్భిణీలకు మరియు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందిస్తారు.చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధిస్తారు అని, పిల్లలు మరియు తల్లులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు , దొడ్ల వెంకటేష్ గౌడ్ , రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాస రావు ,ఉప్పలపాటి శ్రీకాంత్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి నాయకులు శోభన్ సూపర్ వైజర్లు ,నాగమణి, శ్రీలత, ప్రతిభ, అనురాధ, లవకుమారి మరియు నాయకులు,కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనారు.

# రామలింగాచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం ముగింపు వేడుకలు

- **అతి పురాతన ఆలయంలో ముగిసిన శ్రావణ మాసోత్సవాలు**
- **అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సదాశివపేట, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

సదాశివపేట పట్టణంలోని హాట్కర్పేట్‌లో కొలువుదీరిన అతి పురాతనమైన శ్రీ రామలింగాచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాస ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి రోజును పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా



చేపట్టారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులతో కలిసి కాసేపు ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారు. ఆలయానికి విచ్చేసిన

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రావణమాస ముగింపు వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తి గీతాలు, భజనలతో పూర్తిగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపను పొందారు.

# గుమ్మడిదల పోస్టాఫీసు స్థాయి పెంచాలి

- **జనాభాకు తగినట్లు సేవలు సరిపోవడం లేదని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ వినతి**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

గుమ్మడిదలలోని ప్రస్తుత పోస్టాఫీసు స్థాయిని పెంచి సబ్ పోస్టాఫీసుగా ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్‌కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం సమర్పించిన వినతిపత్రంలో గుమ్మడిదల ప్రాంత ప్రజలకు తపాలా సేవల విస్తరణ అత్యవసరంగా మారిందని వివరించారు. గుమ్మడిదలతో పాటు బొంతపల్లి, దొమ్మడుగు, అన్నారం, వీరన్నగూడెం ప్రాంతాలను కలుపుకుని 22 వార్డులతో సుమారు 29 వేల జనాభా కలిగిన మున్సిపాలిటీగా గుమ్మడిదల ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు

గ్రామాల ప్రజలు కూడా గుమ్మడిదల పోస్టాఫీసుపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నివాస ప్రాంతాలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు అనుగుణంగా ప్రస్తుత పోస్టాఫీసు స్థాయి, సేవలు సరిపోవడం లేదని వివరించారు. పోస్టాఫీసు స్థాయిని సబ్ పోస్టాఫీసుగా పెంచితే పింఛన్లు, పొదుపు ఖాతాలు, బీమా, స్పీడ్ పోస్ట్ తదితర సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, పింఛనుదారులు, ఉద్యోగులు, వ్యాపారులు అవసరమైన సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన



పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. దీంతో ప్రజలకు ప్రయాణ సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. జాతీయ రహదారి వెంబడి గుమ్మడిదల ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తపాలా సేవలను కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని గుమ్మడిదల పోస్టాఫీసు స్థాయి పెంపు ప్రక్రియను వేగవంతం చేసి సబ్ పోస్టాఫీసు మంజూరు చేయాలని చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్‌ను కుమార్ గౌడ్ కోరారు.

# అనంతారం పాఠశాలలో పచ్చదనానికి శ్రీకారం







- **స్వచ్ఛతా హి సేవ–2026లో భాగంగా మొక్కల నాటకం**
- **పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సర్పంచ్ కొమ్ము శీను**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

స్వచ్ఛతా హి సేవ-2026 కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణ, పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించడం, విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము శీను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పచ్చని

వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించేలా విద్యార్థులు, గ్రామ ప్రజలు చొరవ చూపాలని సూచించారు. పాఠశాల ఆవరణ పచ్చదనంతో కళకళలాడేలా మరిన్ని మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉట్ల యాదిరెడ్డి, వార్డు

సభ్యుడు గోస్కొండ సాయి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉపాధ్యాయురాలు ఊర్మిళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మన్నె స్వప్న, నాయకులు జింక గోపాల్, మన్నె మహేష్ యాదవ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారంలో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- **వినాయక విగ్రహాల నిమజ్జనానికి భద్రతా చర్యలు చేపట్టాలి**
- **చెరువు, బతుకమ్మ మెట్లను పరిశీలించిన గ్రామ ప్రజాప్రతినిధులు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో అనంతారం గ్రామంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉపసర్పంచ్ ఉట్ల యాదిరెడ్డి, వార్డు సభ్యుడు రామగల రాములుతో పాటు బీఆర్ఎస్ గ్రామ



కమిటీ అధ్యక్షుడు మన్నె మహేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పెరుగు లక్ష్మణ్, తలారి మహేందర్ తదితరులు చెరువును పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు, యువత నిమజ్జన కార్యక్రమంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, చెరువులోకి వెళ్లకుండా అధికారులు సూచించే ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ మెట్లను పరిశీలించారు. చెరువు పరిసరాల్లో భద్రత, పారిశుద్ధ్యం, వెలుతురు తదితర అంశాలపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా గ్రామ ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కత్తితో దాడి కేసులో ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్

**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**

అన్నారం ఎస్.టి. బస్తీకి చెందిన వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని జిన్నారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించినట్లు గుమ్మడిదల పోలీస్‌స్టేషన్ ఎస్ఐ అరుణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నారం ఎస్.టి. బస్తీకి చెందిన గోల్కొండ నాగేందర్ అలియాస్ మోను అదే ప్రాంతానికి చెందిన అమ్మిగారి రాము (32) మధ్య గతంలో బ్యాండ్ విషయమై గొడవలు జరిగినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాత వివాదాలను మనసులో పెట్టుకున్న నాగేందర్ తన స్నేహితులైన గుమ్మడిదలకు చెందిన అర్షద్, నల్లవల్లికి చెందిన శ్రీనివాస్, నర్సాపూర్‌కు చెందిన అఖిల్ సహకారంతో రాముపై కత్తితో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ దాడిలో రాము మెడ, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం బాధితుడిని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. బాధితుడు అమ్మిగారి రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగేందర్ అలియాస్ మోనుతో పాటు అతని ముగ్గురు స్నేహితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నాగేందర్‌ను, అతని స్నేహితులైన అర్షద్, శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మంగళవారం వారిని జిన్నారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు. అనంతరం నిందితులను సంగారెడ్డి జిల్లా కంది జైలుకు తరలించినట్లు తెలిపారు.

**వివాదాలకు దూరంగా ఉండాలి**

ప్రజలు ఎలాంటి వివాదాలను హింసాత్మక ఘటనలకు దారితీయకుండా సంయమనం పాటించాలని ఎస్ఐ అరుణ్‌కుమార్ సూచించారు. ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లు లేదా హింస జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా, న్యాయపరమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని, చిన్నచిన్న వివాదాలు పెద్ద ఘటనలకు దారితీయకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం ఉత్సవాలు జరుపుకోవాలి



- **మున్సిపల్ కమిషనర్ శివాజీ.**

**సదాశివపేట. సెప్టెంబర్ 22. (సిరిన్యూస్)**

వినాయక నిమర్జనం ఏర్పాట్లలో భాగంగా మంగళవారం గాంధీ చౌక్ దగ్గర, ఊబ చెరువు కట్టపై నిమర్జనం ప్రాంతాన్ని చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు, మున్సిపల్ కమిషనర్ శివాజీ , కౌన్సిలర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శివాజీ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఘనంగా జరుపుటకు 10.00 లక్షల రూపాలకు కౌన్సిల్ తీర్మానం తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగా ఊబ చెరువు కట్టపై ఏర్పడినటువంటి గుంతలను మొరంతో పూడ్చుటం, క్రేన్ల ఏర్పాటు చేయడం, ఎల్ఈడి లైట్లు, గాంధీ చౌక్ వద్ద స్టేజి ఏర్పాటు , ఇతరత్రా సానిటరీకి సంబంధించిన పనులు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశం, కౌన్సిలర్లు శంకర్ గౌడ్, షజ్జీ, నర్సింలు, నాయకులు పట్లూరి నాగరాజు గౌడ్, బిట్ల ప్రేమ్ కుమార్, వినాయక నిమజ్జనం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపీడీవో ఇన్‌చార్జి..



**హత్నూర, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్)**

హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ఎస్సీ బాలుర వసతి గృహంలో చేపట్టిన మరమ్మతు పనులను ఎంపీడీవో ఇన్‌చార్జి యూసుఫ్ మంగళవారం పరిశీలించారు. హాస్టల్ భవనంలో ఊడిపోయిన పెచ్చులు తొలగించి మరమ్మతులు చేయడంతో పాటు జాలీల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం హాస్టల్ భవనంలోని గోడలకు పెయింటింగ్, సున్నం పనులను

త్వరలోనే పూర్తి చేస్తామని ఎంపీడీవో ఇన్‌చార్జి యూసుఫ్ తెలిపారు.అంతేకాకుండా టి కే పూర్ హాస్టల్లో మరమత్తులు చూస్తున్నాం అని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేలా అవసరమైన పనులను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.



# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

**శేరిలింగంపల్లి :**

వినాయక చవితి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ , శంషిగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుడికి ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పర్యటించిదత్తాత్రేయ కాలనీ, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో,వెంకట పాపయ్య నగర్ కాలనీలో, ఎన్టీఆర్ నగర్ పాత వాటర్ ట్యాంక్ వద్ద,ఛత్రపతి శివాజీ నగర్, శివమ్మ కాలనీ, శంషిగూడ విలేజ్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, బాగామీర్ కాలనీ, ఆస్బెస్టాస్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ , జయశంకర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ, ఇందిర హిల్స్ కాలనీల వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో

నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ ,శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు.. కేసు నమోదు, డీజే సీజ్

## కోస్గి ఎస్సై టి. చంద్రశేఖర్




**కోస్గి మున్సిపల్(మం) సెప్టెంబర్,22** గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేసినట్లు కోస్గి పోలీసులు గుర్తించారు. దీంతో డీజే ఓనర్, ఆపరేటర్ గా ఉన్న గుండుమల్ కు చెందిన ఆకుల శ్రీనివాస్ కు చెందిన డీజేను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు.ఈ ఘటనపై డీజే ఓనర్ ఆకుల శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోస్గి ఎస్సై టి. చంద్రశేఖర్ తెలిపారు.గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు డీజేలను సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

# సమతుల్య ఆహారంతో ఆరోగ్య వంత మైన సమాజం.



**వలిగొండ సెప్టెంబర్ 22** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ పారిజాత, వలిగొండ అంగన్వాడి టీచర్ బాలవిజయ అన్నారు. పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ -2 కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, మొలకెత్తిన గింజలు, గుడ్లతో ప్రత్యేక ఆహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఏయే ఆహార పదార్థాల్లో ఎలాంటి విటమిన్లు, పోషకాలు ఉంటాయో వివరించారు.పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మంచి పోషక విలువలు ఉండే సమతుల ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి, పిల్లల ఎదుగుదల గురించి, వారి మేధో వికాసం గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# ఊడుగుల సత్యనారాయణ గౌడ్ కు నివాళి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన కత్తి వెంకటస్వామి గౌడ్



**నర్సంపేట, సెప్టెంబర్ 22 (సమయం న్యూస్) :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన, సినీ దర్శకుడు ఊడుగుల వేణుగౌడ్ పెద్దన్న, వరంగల్ జిల్లా గోపా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊడుగుల సత్యనారాయణ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఏఐసీసీ నేషనల్ కో-ఆర్డినేటర్, టీఎల్ఎఫ్ చైర్మన్ ప్రొ. కత్తి వెంకటస్వామి గౌడ్ మంగళవారం సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, సత్యనారాయణ గౌడ్ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి 'మోకుదెబ్బ' రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్దన్ గౌడ్, తాళ్లపెల్లి రామస్వామి గౌడ్, ఊడుగుల చాణక్య గౌడ్, గౌతమ్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంస్కృతి. సాంప్రదాయాలపై అవగాహన...

**రాయపోల్ సెప్టెంబర్ 22.** సిద్దిపేట జిల్లా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలపై అవగాహన కల్పించేందుకు మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ రాజగోపాల్ రెడ్డి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వారు విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాల ప్రాముఖ్యతను వివరించి, వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకొని, సంస్కృతి మరియు వారసత్వ విలువలను తెలుసుకోవాలని సూచించారు.

# దోస్త్ స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం

- కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్

**రామాయంపేట, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్)**




రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు 'దోస్త్' స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. కె. హుస్సేన్ తెలిపారు. డిగ్రీలో చేరాలనుకునే రామాయంపేట పట్టణం, పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

**దోస్త్ స్పాట్ అడ్మిషన్లకు చిట్టచివరి అవకాశం**

రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీ 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం 'దోస్త్' ద్వారా స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. కె. హుస్సేన్ తెలిపారు.కళాశాలలో బీఏ, బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (ఫిజికల్ సైన్స్), బీఎస్సీ (లైఫ్ సైన్స్) కోర్సుల్లో ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23న ఖాళీ సీట్ల వివరాలను ప్రదర్శించి, 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం 28, 29 తేదీల్లో వన్‌టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలి**

ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, టీసీ, స్టడీ సర్టిఫికెట్, వర్తించే వారికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.425గా ఉంటుందని తెలిపారు. స్థానిక అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని, స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని స్పష్టం చేశారు. రామాయంపేట పట్టణం, పరిసర ప్రాంతాల విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కళాశాలను సంప్రదించి, నిర్ణీత తేదీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై ప్రవేశాలు పొందాలని డా. కె. హుస్సేన్ కోరారు.

# గణనాథుడి సందడితో గుమ్మడిదల పారిశ్రామికవాడ

- అడుగడుగునా వినాయక మండపాలు.. నిత్యం పూజలు, అన్నదానాలు
- మండపాల సందర్శనలో ప్రజాప్రతినిధులు, నాయకులు.. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):**



గణేష్ నవరాత్రి ఉత్సవాలతో గుమ్మడిదల పారిశ్రామికవాడ భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. పారిశ్రామికవాడ పరిధిలో భారీ స్థాయిలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తూ భక్తులు గణనాథుడిని కొలుస్తున్నారు. వినాయక మండపాల వద్ద రోజుకో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తూ ఉత్సవాలను వైభవంగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పలు మండపాల వద్ద ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రముఖులను ఆహ్వానిస్తూ ఉత్సవ కమిటీలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచుతున్నాయి.

**మండపాల సందర్శనలో బిజీబిజీగా నాయకులు**

గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినాయక మండపాల సందర్శనలో నిత్యం బిజీబిజీగా కనిపిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ గ్రామాలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. నిర్వాహకులు నాయకులకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరిస్తున్నారు.

**ప్రతి గల్లీలో గణనాథుడే**

గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామాలు, కాలనీల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రతి గల్లీలో వినాయక మండపం ఏర్పాటు కావడంతో ఎక్కడ చూసినా గణనాథుడి నామస్మరణ, భక్తిగీతాలు, భజనలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో మహిళలు భక్తి పాటలకు ఆటపాటలు, కోలాటాలతో ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. యువత సైతం గణేష్ ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహిస్తోంది. నేటి కాలానికి అనుగుణంగా సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్న వివిధ వినోదాత్మక ఆటలను నిర్వహిస్తూ యువతను ఆకట్టుకుంటున్నారు. దీంతో మండపాల వద్ద భక్తి, వినోదం కలగలిసి ఉత్సవ వాతావరణం నెలకొంది.

**భక్తి.. సేవ.. సందడితో సాగుతున్న ఉత్సవాలు**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం పూజలకే పరిమితం కాకుండా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సామాజిక ఐక్యతకు వేదికగా మారుతున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సవాల్లో భాగస్వాములవుతూ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. మొత్తంగా గుమ్మడిదల పారిశ్రామికవాడలో ఎటుచూసినా వినాయక మండపాల సందడి, భక్తుల రద్దీ, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆ నోటీసులకు కారణమేంటి?

- ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- 'లాజికల్ డిస్క్రిపెన్సీ' అంటే ఏంటో చెప్పాలని ఆదేశం
- యాంత్రికంగా నోటీసులు జారీ చేస్తున్నారా?.. ధర్మాసనం ప్రశ్న
- ఢిల్లీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విచారణ
- చట్టబద్ధ ప్రక్రియ లేకుండా ఒక్క ఓటూ తొలగించబోమన్న ఈసీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ఢిల్లీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా లక్షల మంది ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. 'లాజికల్ డిస్క్రిపెన్సీ' పేరుతో నోటీసులు ఇవ్వడానికి అసలు ప్రాతిపదిక ఏమిటని నిలదీసింది. ఈ పదానికి అర్థమేంటి? ఏ ప్రమాణాలతో ఓటర్లను ఈ విభాగంలోకి తీసుకొస్తున్నారు? నోటీసులు యాంత్రికంగా జారీ అవుతున్నాయా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ వ్యవహారంపై విచారణ చేపట్టింది. ఢిల్లీలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ.. ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసుల్లో నిర్దిష్ట కారణాలను స్పష్టంగా తెలియజేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఏ ప్రాతిపదికన ఒక ఓటరును 'లాజికల్ డిస్క్రిపెన్సీ' విభాగంలోకి తీసుకొస్తున్నారో స్పష్టత లేదన్నారు. ఈ వర్గీకరణకు సంబంధించిన ప్రమాణాలు, నిర్వచనాలు, విధివిధానాలను బహిర్గతం చేయాలని పిటిషనర్లు కోరారు. ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటు దక్కిన వారిలో దాదాపు 33.13 లక్షల మందిని 'నో మ్యాపింగ్', 'లాజికల్ డిస్క్రిపెన్సిస్' కారణాలతో నోటీసుల కోసం గుర్తించినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు. వీరిలో 13.79 లక్షల మందిని 'నో మ్యాపింగ్', 19.33 లక్షల మందిని 'లాజికల్ డిస్క్రిపెన్సిస్' విభాగంలో గుర్తించినట్లు కోర్టు ముందుంచారు. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పెద్ద సంఖ్యలో నోటీసులు దాదాపు యాంత్రికంగా జారీ అవుతున్నట్లు కనిపిస్తోందని పేర్కొంటూ, ఈ ప్రక్రియలో అదనపు రక్షణ చర్యలు అవసరమేమో పరిశీలించాలని ఎన్నికల సంఘానికి సూచించింది. 'లాజికల్ డిస్క్రిపెన్సీ'గా గుర్తించడానికి ఉపయోగిస్తున్న ప్రాతిపదికపై స్పష్టత అవసరమని తెలిపింది. నోటీసు అందుకున్న ఓటరికి తన వివరాల్లో అసలు సమస్య ఏమిటో అర్థమయ్యేలా కారణం తెలియజేయాల్సిన అవసరాన్ని కోర్టు ప్రస్తావించింది. ఓటర్ల స్పందనను సులభతరం చేసేందుకు వాట్సాప్, ఈమెయిల్ వంటి మార్గాలను కూడా పరిశీలించాలని సూచించింది. ఎన్నికల సంఘం తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది.. చట్టంలో నిర్దేశించిన ప్రక్రియను పాటించకుండా ఏ ఒక్కరి పేరునూ ఓటర్ల జాబితా నుంచి తొలగించబోమని కోర్టుకు తెలిపారు. నోటీసుల వెనుక కారణాలను ఓటర్లకు తెలియజేస్తున్నామని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు విచారణకు ముందే ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధించిన బూత్‌ల వారీ వివరాలను, గుర్తించిన వ్యత్యాసాల కారణాలను ప్రచురించింది. పేర్లు, తల్లిదండ్రుల పేర్లలో తేడాలు, గత ఓటర్ల జాబితాతో అనుసంధానం కాకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొంది.

# యూపీఐ చెల్లింపులపై అపోహలొద్దు

- ఎండీఆర్‌పై కేంద్రం స్పష్టత
- చిరు వ్యాపారులపై అదనపు భారం ఉండదని వెల్లడి
- రూ.2 వేల వరకు మర్చంట్ చెల్లింపులకు ఎండీఆర్ సున్నా
- మెజారిటీ డిజిటల్ లావాదేవీలపై ప్రభావం లేదని వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించనున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టత ఇచ్చింది. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావులేదని, చిరు వ్యాపారులపై అదనపు భారం పడదని వెల్లడించింది. రూ.2 వేల వరకు జరిగే మర్చంట్ చెల్లింపులకు ఎండీఆర్ పూర్తిగా సున్నా అని పేర్కొంది. యూపీఐ చెల్లింపులు ఖరీదవుతాయన్న వాదనలు తప్పుదారి పట్టించేవని కేంద్రం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మెజారిటీ డిజిటల్ చెల్లింపులకు ఎండీఆర్ వర్తించదని వివరించింది. దీనివల్ల సాధారణ వినియోగదారులు, చిరు వ్యాపారులపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎండీఆర్ వర్తించే సందర్భాల్లో వ్యాపారి చెల్లించిన జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా పొందవచ్చని కేంద్రం వివరించింది. అమ్మకాలపై చెల్లించాల్సిన జీఎస్టీ నుంచి దీనిని సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది. నెలకు లక్ష రూపాయల వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే వ్యాపారులకు ఎండీఆర్ ఉండదని, అందువల్ల ఎండీఆర్‌పై జీఎస్టీ భారం కూడా తలెత్తదని తెలిపింది. యూపీఐ లావాదేవీలపై కొత్తగా భారీ ఛార్జీలు పడతాయన్న ప్రచారంతో వినియోగదారులు, చిరు వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసింది.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

# ప్రజాహితమే శ్వాస

## సేవే మార్గం.. సాయం అతని నైజం

- నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటానంటున్న మహేష్ గుప్తా
- తాత అంజయ్య గుప్త ఆశయాలతో సేవాపథంలో పయనం
- శివంపేటలో సొంత ఖర్చుతో రూ.2 లక్షలతో చిల్డ్రన్స్ పార్కు
- 2 వేల మంది విద్యార్థులకు నిధులతో ఉచిత బస్సు పాస్‌లు
- పాఠశాలల్లో ఎగ్జామ్ కిట్లు, వికలాంగులకు సైకిళ్ల పంపిణీ
- పల్లెలకు సొంత ఖర్చులతో ఎల్‌ఈడీ వెలుగులు





5

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
బుధవారం
సెప్టెంబర్-23-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 258
పేజీలు : 5



# మూడేళ్లకు సిద్ధం.. రామతీర్థం వైపు గ్రహణం!

రామతీర్థం వైపు అడుగు ముందుకు పడని వైనం

## కామారెడ్డి-మెదక్ సరిహద్దులో మంజీరా వంతెన నిర్మాణం పూర్తి

- మూడేళ్లు గడుస్తున్నా మొదలుకాని అప్రోచ్ రోడ్డు పనులు
- రహదారి అనుసంధానం లేక నిరుపయోగంగా కోట్లాది రూపాయల ప్రాజెక్టు
- అందుబాటులోకి వస్తే నిజామాబాద్, కామారెడ్డిల నుంచి హైదరాబాద్‌కు తగ్గనున్న దూరం
- గణనీయంగా తగ్గనున్న ఇంధన వ్యయం, విలువైన ప్రయాణ సమయం
- ఆర్టీసీ బస్సులు, సరుకు రవాణా వాహనాలకు దక్కనున్న ప్రత్యామ్నాయ రూట్
- పంట ఉత్పత్తులను వేగంగా తరలించేందుకు రైతులకు ఎంతో మేలు
- అప్రోచ్ రోడ్డు నిధులపై నోరు మెదపని ఆర్అండ్ బీ అధికారులు
- ప్రభుత్వం వెంటనే మార్గాన్ని ప్రారంభించాలని ప్రజల డిమాండ్

3





రెండు కీలక జిల్లాల మధ్య రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేసే అత్యంత ప్రాధాన్యత కలిగిన మంజీరా నది వంతెన పూర్తయి మూడేళ్లు గడుస్తున్నా ప్రజా వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా మిగిలిపోయింది. కామారెడ్డి జిల్లా తాండూర్ మండలం ఎంకంపల్లి నుంచి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం వైపు మంజీరా నదిపై ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఈ భారీ వంతెనను నిర్మించింది. కామారెడ్డి జిల్లా పరిధిలోని ఎంకంపల్లి వైపు పనులు పూర్తిగా ముగిసినప్పటికీ.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం వైపు అప్రోచ్ రోడ్డు, రహదారి అనుసంధాన పనులు ప్రారంభం కాకపోవడంతో వంతెన నిరుపయోగంగా మారింది. కోట్లు వెచ్చించి కట్టిన బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు అనుసంధానం లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - (మెదక్-సిరిన్యూస్)

# బస్టాండ్ నుంచి కబ్జాలు తొలగించండి

## పంచాయతీ కార్యదర్శి కి డిపో మేనేజర్ లేఖ

పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 22, (సిరి న్యూస్); ఈ నెల 19 వ తేదీన సిరి న్యూస్‌లో ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే అనే వార్త కు నారాయణఖేడ్ ఆర్ టీ సీ డిపో మేనేజర్ స్పందించారు. ఈ మేరకు మంగళ వారం నారాయణఖేడ్ డిపో మేనేజర్ పెద్ద శంకరంపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి లేఖ రాశారు. ఆర్ టీ సీ స్థలంలో ఆక్రమణ లు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద శంకరం పేట బస్టాండ్‌లో జరిగిన ఆక్రమణలపై ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ (డీఎం) స్పందిస్తూ, ఆక్రమ ణదారులను వెంటనే గుర్తించి తొల గించాలని పంచాయతీ కార్యదర్శికి అధికారిక లేఖ రాశారు.



2






# అదే దందా.. అడ్డా మారింది!



## ఒక్కరోజే లారీల తొలగింపు.. మళ్లీ సర్వీస్ రోడ్డుపై ప్రత్యక్షం

- అధికారులు చర్యలు తీసుకున్నా.. మరుసటి రోజే యథావిధిగా లారీల నిలిపివేత
- ఇంత ధైర్యం ఎక్కడి నుంచి?.. స్థానికుల ప్రశ్న
- మరో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
- ధర్నా చేస్తాం.. కాలనీవాసుల హెచ్చరిక



4




రామచంద్రాపురం, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): 'సిరి' హెచ్చరించింది.. ఒక ప్రాణం.. అధికారులు స్పందించారు.. లారీలు తొలగించారు.. అంతే.. ఒక్కరోజు గడిచిందో లేదో మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీలను మళ్లీ నిలిపి ఉంచడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అడ్డా మారినా.. సమస్య మాత్రం మారలేదని వారు మండిపడుతున్నారు.

# బస్టాండ్ నుంచి కబ్జాలు తొలగించండి

## పంచాయతీ కార్యదర్శి కి డిపో మేనేజర్ లేఖ

పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 22, (సిరి న్యూస్); ఈ నెల 19 వ తేదీన సిరి న్యూస్ లో ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే అనే వార్త కు నారాయణఖేడ్ ఆర్ టీ సీ డిపో మేనేజర్ స్పందించారు. ఈ మేరకు మంగళ వారం నారాయణఖేడ్ డిపో మేనేజర్ పెద్ద శంకరం పేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి లేఖ రాశారు. ఆర్ టీ సీ స్థలంలో ఆక్రమణ లు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద శంకరం పేట బస్టాండ్‌లో జరిగిన ఆక్రమణలపై ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ (డీఎం) స్పందిస్తూ, ఆక్రమణదారు లను వెంటనే గుర్తించి తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి అధికారిక లేఖ రాశారు.






www.siridaily.com | సిరి | 3

ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే!

### సంఘటన నేపథ్యం

పెద్ద శంకరం పేట లోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో కొంత కాలంగా ప్రభుత్వ జాగాను కొందరు ఆక్రమించుకుని షాపులు, స్టాళ్లు ఏర్పాటు చేసుకున్నారని, అలాగే పాత జాతీయ రహదారి పై కూడా అక్రమంగా షాపులు పెట్టుకున్నారు. దీని వల్ల బస్సుల రాకపోకలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని *సిరి న్యూస్* లో 19 వ తేదీన వార్త రావడం తో ఆర్ టీ సీ అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ ఫిర్యాదుల మేరకు డిపో మేనేజర్ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు జరిమానాలు విధించే ప్రక్రియ మొదలుపెట్టనున్నారు.

సిరి ఎఫెక్ట్

### ఆర్టీసీ డీఎం చర్య

ఆక్రమణలను పూర్తిగా తొలగించేందుకు ఆర్టీసీ డిపో మేనేజర్ పంచాయతీ కార్యదర్శికి అధికారిక లేఖ రాసి, ఆక్రమణదారులను గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. లేఖలో బస్టాండ్ ప్రాంగణంలోని ప్రభుత్వ జాగా ను ఎవరెవరు ఆక్రమించా రో పూర్తి వివరాలు సేకరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### స్థానికుల డిమాండ్లు

అక్రమ లీజులు, నిబంధనలకు విరుద్ధంగా షాపులను ఇతరులకు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్ లో ప్రయాణికులకు, బస్సులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

### చట్టపరమైన అంశాలు

పంచాయతీ జాగాలో ఆక్రమణల విషయంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అథారిటీ (పంచాయతీ కార్యదర్శి/అధ్యక్షుడు) ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట సమయంలో ఆక్రమణ తొలగించాలని ఆదేశించవచ్చు. ఒకవేళ ఆక్రమణదారులు పాటించక పోతే, రెవెన్యూ అథారిటీల సహాయంతో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

- అప్రమత్తంగా ఉండాలి..
- డీజేలకు అనుమతి లేదు
- రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా
- ట్రాన్స్కో ఏ ఈ తిరుపతిరెడ్డి
- మున్సిపల్ కమిషనర్ రవీందర్





రామాయంపేట, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) వినాయక నిమజ్జనం వేడుకలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా సూచించారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రామాయంపేట సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలో సుమారు 648 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం నుంచి నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహకులు, యువజన సంఘాలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విగ్రహాలను తరలించే వాహనాల కండిషన్‌ను ముందుగానే పరిశీలించుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీజే సౌండ్ ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువుల వద్దకు వెళ్లే సమయంలో యువత, భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు

విద్యుత్ శాఖ సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు రామాయంపేట విద్యుత్ శాఖ ఏఈ తిరుపతిరెడ్డి తెలిపారు. నిమజ్జనానికి విగ్రహాలను తరలించే సమయంలో అవసరమైన చోట జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగినా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

### సర్వాయికుంట వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

వినాయక నిమజ్జనానికి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఏ. రవీందర్ తెలిపారు. సర్వాయికుంట వద్ద భారీ క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు విద్యుత్ సరఫరా, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు అధికారులకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు.



# సేవా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టుల రక్తదాన శిబిరం

- బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
- అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 22 ( సిరి న్యూస్ ):** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJHJU) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం సంగారెడ్డి ఐబీలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లా నలు మూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల బస్‌పాస్‌లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మార్గనిర్దేశంలో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ సంగారెడ్డితో పాటు పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, ఆందోల్, హత్నూర, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారని పేర్కొన్నారు. వార్తా సేకరణతో పాటు సామాజిక సేవలోనూ జర్నలిస్టులు ముందుండాలని అన్నారు.



రెండు కీలక జిల్లాల మధ్య రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేసే అత్యంత ప్రాధాన్యత కలిగిన మంజీరా నది వంతెన పూర్తయి మూడేళ్లు గడుస్తున్నా ప్రజా వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా మిగిలిపోయింది. కామారెడ్డి జిల్లా తాండూర్ మండలం ఎంకంపల్లి నుంచి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం వైపు మంజీరా నదిపై ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఈ భారీ వంతెనను నిర్మించింది. కామారెడ్డి జిల్లా పరిధిలోని ఎంకంపల్లి వైపు పనులు పూర్తిగా ముగిసినప్పటికీ.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం వైపు అప్రోచ్ రోడ్డు, రహదారి అనుసంధాన పనులు ప్రారంభం కాకపోవడంతో వంతెన నిరుపయోగంగా మారింది. కోట్లు వెచ్చించి కట్టిన బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు అనుసంధానం లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - (మెదక్-సిరిన్యూస్)



# మూడేళ్లకు సిద్ధం.. రామతీర్థం వైపు గ్రహణం!

**కామారెడ్డి-మెదక్ సరిహద్దులో మంజీరా వంతెన నిర్మాణం పూర్తి**

## రామతీర్థం వైపు అడుగు ముందుకు పడని వైనం

- మూడేళ్లు గడుస్తున్నా మొదలుకాని అప్రోచ్ రోడ్డు పనులు
- రహదారి అనుసంధానం లేక నిరుపయోగంగా కోట్లాది రూపాయల ప్రాజెక్టు
- అందుబాటులోకి వస్తే నిజామాబాద్, కామారెడ్డిల నుంచి హైదరాబాద్‌కు తగ్గనున్న దూరం
- గణనీయంగా తగ్గనున్న ఇంధన వ్యయం, విలువైన ప్రయాణ సమయం
- ఆర్టీసీ బస్సులు, సరుకు రవాణా వాహనాలకు దక్కనున్న ప్రత్యామ్నాయ రూట్
- పంట ఉత్పత్తులను వేగంగా తరలించేందుకు రైతులకు ఎంతో మేలు
- అప్రోచ్ రోడ్డు నిధులపై నోరు మెదపని ఆర్అండ్ బీ అధికారులు
- ప్రభుత్వం వెంటనే మార్గాన్ని ప్రారంభించాలని ప్రజల డిమాండ్

### ఆర్టీసీ బస్సు సర్వీసులు.. సరుకు రవాణాకు కొత్త రూట్..

ఈ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రభుత్వ ప్రజా రవాణా వ్యవస్థతో పాటు భారీ సరుకు రవాణా వాహనాలకు అనుకూలమైన రూట్ లభించనుంది. నిజామాబాద్, కామారెడ్డిల నుంచి నిత్యం రాజధానికి రాకపోకలు సాగించే వేలాది మంది ఉద్యోగులు, చిరు వ్యాపారులు, కూలీలు, విద్యార్థులకు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను నడపడం ద్వారా అటు ఆర్టీసీ సంస్థకు లాభాలు రావడంతో పాటు ప్రయాణికులకు కూడా టికెట్ ఛార్జీలు, సమయం ఆదా అవుతాయి. అంతటి ప్రాధాన్యత ఉన్న మార్గాన్ని అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అధికారుల స్పష్టత ఏది?

వంతెన పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా రామతీర్థం వైపు కనీసం అడుగు కూడా ముందుకు పడకపోవడానికి గల కారణాలను రోడ్లు భవనాల శాఖ అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. రామతీర్థం వైపు భూసేకరణ పూర్తయిందా? అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి పరిపాలనాపరమైన నిధులు మంజూరయ్యాయా? ఇంకా ఎంత బడ్జెట్ అవసరం? పనులు ఎప్పుడు మొదలుపెడతారు? అన్న అంశాలపై అధికార యంత్రాంగం శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో పూర్తయిన వంతెనను పిచ్చి మొక్కల పాలు చేయకుండా, ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి రామతీర్థం అప్రోచ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మెదక్, కామారెడ్డి జిల్లాల ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

### సమయం, ఇంధనం ఆదా..

ఈ వంతెన అందుబాటులోకి వచ్చి రామతీర్థం నుంచి పాపన్నపేట, నార్సింగి, చిత్రియాల్ ఎక్స్ రోడ్ మీదుగా నర్సాపూర్ వైపు వెళ్లే రహదారితో అనుసంధానమైతే సరికొత్త ప్రయాణ విప్లవం రానుంది. ప్రస్తుతం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి మెదక్ మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే ప్రజలు చుట్టూ తిరిగి ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో ప్రయాణ దూరం, సమయంతో పాటు తీవ్ర స్థాయిలో ఇంధన వ్యయం భరించాల్సి వస్తోంది. ఒకవేళ రామతీర్థం-ఎంకంపల్లి మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి హైదరాబాద్ వెళ్లే వారికి ఏకంగా 60 నుంచి 70 కిలోమీటర్ల మేర దూరం గణనీయంగా తగ్గుతుందని స్థానికులు, నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



### అత్యవసర వైద్యానికి సులువైన మార్గం

ఈ కొత్త మార్గం తెరుచుకుంటే ఇరు జిల్లాల పరిధిలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి భారీ మేలు జరగనుంది. రైతులు తమ పంట ఉత్పత్తులను సమీప మార్కెట్లకు వేగంగా తరలించడంతో పాటు ఎరువులు, విత్తనాలు, సాగు పరికరాలను తక్కువ రవాణా ఖర్చులతో తెచ్చుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు అత్యవసర సమయాల్లో వైద్య సదుపాయాల కోసం ఈ రహదారి సంజీవనిలా మారనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారు, వృద్ధులు, గర్భిణులు, రోడ్డు ప్రమాద బాధితులను మెదక్, నర్సాపూర్ లేదా హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించడానికి ప్రయాణ సమయం తగ్గి అమూల్యమైన ప్రాణాలు నిలబడతాయని ప్రజలు చెబుతు






సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల తొలగింపు

# అదే దందా.. అడ్డా మారింది!

## ఒక్కరోజే లారీల తొలగింపు.. మళ్లీ సర్వీస్ రోడ్డుపై ప్రత్యక్షం

- **అధికారులు చర్యలు తీసుకున్నా.. మరుసటి రోజే యథావిధిగా లారీల నిలిపివేత**
- **ఇంత ధైర్యం ఎక్కడి నుంచి?.. స్థానికుల ప్రశ్న**
- **మరో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**
- **ధర్నా చేస్తాం.. కాలనీవాసుల హెచ్చరిక**



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):** 'సిరి' హెచ్చరించింది.. ఒక ప్రాణం.. అధికారులు స్పందించారు.. లారీలు తొలగించారు.. అంతే.. ఒక్కరోజు గడిచిందో లేదో మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీలను మళ్లీ నిలిపి ఉంచడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అడ్డా మారినా.. సమస్య మాత్రం మారలేదని వారు మండిపడుతున్నారు.

### చర్యలు ఒక్క రోజుకే పరిమితమా?

ఇసుక లారీలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని 'సిరి' వరుస కథనాలు ప్రచురించిన నేపథ్యంలో అధికారులు ఇటీవల లారీలను తొలగించారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు భావించారు. కానీ తాజాగా మళ్లీ అదే ప్రాంతంలో లారీలను నిలిపి ఉంచడంతో అధికారుల చర్యలు తాత్కాలికంగానే మిగిలిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఎవరి అండతో ఈ ధైర్యం?

అధికారులు తొలగించిన లారీలను మళ్లీ అదే ప్రాంతానికి తీసుకొచ్చే పరిస్థితి ఎలా ఏర్పడిందన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇసుక లారీల వెనుక ఎవరైనా రాజకీయ లేదా ఇతర ప్రభావం ఉందా? లేక అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారా? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### మరో ప్రాణం పోయే వరకు చూస్తారా?

ఇదే ప్రాంతంలో ఇసుక లారీ కారణంగా ఇప్పటికే ప్రాణనష్టం జరిగిన నేపథ్యంలో మళ్లీ లారీలను రోడ్డుపై నిలిపివేయడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ఇసుక, లారీల పార్కింగ్‌తో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. "మరో ప్రాణం పోయిన తర్వాత చర్యలు తీసుకుంటారా?" అంటూ ప్రశ్నిస్తున్నారు.

### పైస్థాయి అధికారులు స్పందించాలి

ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పైస్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల నిలిపివేతకు శాశ్వత అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. కేవలం ఒకరోజు చర్యలతో కాకుండా.. సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

### ధర్నా చేస్తాం.. కాలనీవాసుల హెచ్చరిక

సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల నిలిపివేతను వెంటనే అడ్డుకోకపోతే ఆందోళనకు దిగుతామని రామచంద్రా రెడ్డి నగర్ కాలనీవాసులు హెచ్చరించారు. ఇప్పటికే ఒక ప్రాణం కోల్పోయిన ఘటన జరిగినప్పటికీ మళ్లీ లారీలను రోడ్డుపై నిలిపివేయడం ఆందోళనకరమన్నారు. అధికారులు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపకపోతే కాలనీ వాసులంతా కలిసి ధర్నా చేపడతామని స్పష్టం చేశారు.


సిరి
2 | సిరి | www.siridaily.com
'సిరి' హెచ్చరించినా..
పట్టించుకోని అధికారులు


హైవేపై ఇసుక
మాఫియా!


www.siridaily.com | సిరి | 3
ఇసుక లారీల వరుసలు..
ప్రమాదంలో ప్రజల ప్రాణాలు





# ప్రజాహితమే శ్వాస

## సేవే మార్గం.. సాయం అతని నైజం

- నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటానంటున్న మహేష్ గుప్తా
- తాత అంజయ్య గుప్త ఆశయాలతో సేవాపథంలో పయనం
- శివంపేట మండలంలో సొంత ఖర్చుతో రూ.2 లక్షలతో చిల్డ్రన్స్ పార్కు
- 2 వేల మంది గ్రామీణ విద్యార్థులకు సొంత నిధులతో ఉచిత బస్సు పాస్‌లు
- పాఠశాలల్లో ఎగ్జామ్ కిట్లు, ల్యాప్‌టాప్‌లు, వికలాంగులకు సైకిళ్ల పంపిణీ
- మండలంలోని పల్లెలకు సొంత ఖర్చులతో ఎల్ఈడీ వెలుగులు
- 62 బోరు బావులు వేయించిన అపర భగీరథుడు
- పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు పెద్దన్నలా పుస్తె మెట్టల కానుక
- యువతను క్రీడారంగం వైపు నడిపిస్తూ స్పోర్ట్స్ కిట్లు, జెర్సీల అందజేత
- కోతుల బెడద నివారణకు సొంతంగా రూ.5 లక్షలు వెచ్చించిన వైనం
- పబ్బ మహేష్ గుప్తాపై 'సిరి' స్పెషల్ స్టోరీ

(బాలు నాయక్)
(శివ్వంపేట-సిరిన్యూస్)

రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజాసేవను నిరంతర వ్రతంగా భావించే నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారు. అలాంటి కోవకు చెందిన నాయకుడే మెదక్ జిల్లా శివంపేట మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా. తన తాత స్వర్గీయ అంజయ్య గుప్త చూపిన బాటలో నడుస్తూ, మానవతా దృక్పథమే ఊపిరిగా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. 'నాకు అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే నా జీవిత పరమార్థం' అంటూ శివంపేట మండల పరిధిలోని ప్రతి పల్లెకూ ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.



### సొంత నిధులతో అభివృద్ధి పనులు..

ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత సంపాదనను ప్రజా సంక్షేమానికి వెచ్చించడంలో మహేష్ గుప్తా ముందుంటారు. శివంపేట మండల కేంద్రంలో చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి సుమారు రూ.2 లక్షల సొంత వ్యయంతో ఆహ్లాదకరమైన చిల్డ్రన్స్ పార్కును నిర్మించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎగ్జామ్ ప్యాడ్స్, కంపాస్ బాక్సులు, పెన్నులు అందజేయడమే కాకుండా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను స్వయంగా ఇప్పించారు. దూర ప్రాంతాల నుంచి చదువుకోవడానికి వచ్చే దాదాపు రెండు వేల మంది నిరుపేద విద్యార్థులకు తాలూకా కేంద్రానికి వెళ్లేందుకు సొంత ఖర్చుతో ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించారు. అంతేకాకుండా శివంపేట జడ్పీ హైస్కూల్, పాంబండ పాఠశాలలకు ల్యాప్‌టాప్‌లు, తన జన్మదినం సందర్భంగా పేద విద్యార్థినులకు, దివ్యాంగులకు సైకిళ్లను పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. పల్లెల్లో చీకట్లను పారద్రోలేందుకు మండలంలోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీలకు సొంత ఖర్చుతో ఎల్ఈడీ వీధి దీపాలను అందించారు.

### 62 బోరు బావులతో అపర భగీరథుడు

కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించడంలో మహేష్‌గుప్తా ఎప్పుడూ ముందుంటారు. మండలంలో రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి, అర్ధాంతరంగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధితులకు ప్రతి కుటుంబానికి రూ.5 వేల తక్షణ ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందించి అండగా నిలుస్తున్నారు. పేదింటి ఆడపడుచుల వివాహాలకు పెద్దన్న పాత్ర పోషిస్తూ తాళిబొట్టు, మెట్టెలను బహుకరిస్తున్నారు. గ్రామీణ విద్యను బలోపేతం చేసేందుకు పిల్లుట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సొంత నిధులతో విద్యా వాలంటీర్లను నియమించి, వారికి ప్రతినెలా గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. అన్నింటికీ మించి, వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్న గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఏకంగా 62 బోరు బావులను తన సొంత ఖర్చులతో వేయించి మండల ప్రజల దృష్టిలో అపర భగీరథుడుగా నీరాజనాలు అందుకుంటున్నారు.

### ఆధ్యాత్మికత, క్రీడా ప్రోత్సాహం..

దైవచింతన, సమాజ సేవ రెండూ ఒకే నాణేనికి ఉన్న





రెండు ముఖాలని నమ్మే మహేష్ గుప్తా.. తన తల్లిదండ్రులు కీర్తిశేషులు పబ్బ అయియ్య గుప్త, రామన్నల జ్ఞాపకార్థం ప్రసిద్ధ బగలముఖి శక్తిపీఠంలో ప్రతి అమావాస్య నాడు వేలాది మంది భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న నూతన ఆలయాలకు, బంజారా బిడ్డల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ భవాని నూతన మందిరాల నిర్మాణానికి ఉదారంగా లక్షలాది రూపాయల విరాళాలు అందజేశారు. మరోవైపు యువత చెడు వ్యసనాల బారిన పడకుండా వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు క్రికెట్, వాలీబాల్ కిట్లు, స్పోర్ట్స్ జెర్సీలను ఉచితంగా అందజేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.

### కోతుల బెడద నివారణకు రూ. 5 లక్షలు

ఇటీవల శివంపేట మండల కేంద్రంలో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయి ప్రజలు, రైతులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడి నిత్యావసరాలను నాశనం చేయడం, దాడులకు పాల్పడటం స్థానికులకు నిద్రలేకుండా చేసింది. ఈ సమస్యను గ్రామస్తులు మహేష్ గుప్తా దృష్టికి తీసుకెళ్లగానే.. అధికార యంత్రాంగం కోసం వేచి చూడకుండా తక్షణమే స్పందించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తన సొంత జేబులోంచి ఏకంగా రూ.5 లక్షలు కేటాయించి, కోతులను పట్టే ప్రత్యేక నిపుణుల బృందాన్ని రంగంలోకి దించారు. పట్టుబడిన కోతులను సురక్షితంగా దట్టమైన అటవీ ప్రాంతాలకు తరలిస్తూ గ్రామస్తులకు ఊరట కల్పించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా అడుగులు వేస్తున్న మహేష్ గుప్తా సేవానిరతిపై శివంపేట మండల ప్రజలు, మేధావులు, యువత ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



